

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
శుక్రవారం | 17 నవంబర్ 2023 | www.navatelangana.com

పార్టీల చరిత్రను చూసి ఓటు వేయండి

- నిస్వార్థ ప్రజా సేవకుడు కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించండి
- మాజీ ఎంపీ మీడియం బాబూరావు



10లో...

ఎమ్మెల్యే పెట్టించిన..అక్రమ కేసులు ఎత్తివేపిస్తా

- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..
- పొంగులేటి శ్రీనివాసరెడ్డి



12లో...

తొలిసారి మన్యం గడ్డంపై రాహుల్ గాంధీ



- నేడు మణుగూరులో రోడ్ షో..
- పర్యటన విజయవంతంపై కాంగ్రెస్ దృష్టి

నవతెలంగాణ -బూర్గంపాడు/మణుగూరు

మన్యం ప్రాంతమైన మణుగూరులో తొలిసారిగా ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ పర్యటించనున్నారు. పినపాక నియోజకవర్గం విజయాన్ని కాంక్షిస్తూ మణుగూరులో శుక్రవారం రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లో రాహుల్ గాంధీ పాల్గొననున్నారు. ఇందుకుగాను కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ పర్యటన విజయవంతం చేసేందుకు అన్ని మండలాల నుంచి జన సమీకరణ చేసేందుకు పార్టీ సన్నాహాలు చేస్తోంది. ప్రధానంగా బూర్గంపాడు, పినపాక, అశ్వాపురం, మణుగూరు, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల తదితర మండలాల నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణకు ఆయా మండలాల పార్టీ నాయకులు దృష్టి సారించి ఏర్పాట్లు చేస్తున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ప్రత్యేక

మిగతా 3లో...

అడ్డా కూలీల జేజేలు



ఎన్నికల ప్రచారంతో బోసిపోతున్న అడ్డాలు

- రోజంతా ప్రచారంలో ఉంటే రూ.500 పైనే..
- ముందుగానే కూలీలను గుత్తా పట్టిన పార్టీలు
- ఇక్కడ కూడా మేస్త్రీల 'అడ్డ'గోలు దోపిడీ

ఎన్నికల ప్రచారం అడ్డాపై కూలీలు జై కొడుతున్నారు. నెలరోజుల క్రితం వరకు ఉదయాన్నే చద్ది చంకన పెట్టుకుని పని కోసం నగరాలు, పట్టణాల్లోని అడ్డాలపైకి చేరిన వర్కర్లు ఇప్పుడు...చేతిలో జెండాలతో ఇంటింటికి తిరిగి ఓట్లు అడుగుతున్నారు. ఎన్నికల ర్యాలీలో నినాదాలు చేస్తున్నారు. బిర్యానీలు, ప్యాకెట్ల భోజనంతో కడుపు నింపుకుంటున్నారు.

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

తెలంగాణ సాధారణ అసెంబ్లీ ఎన్నికల పండుగ అడ్డాకూలీలకు ఉపాధి మార్గంగా మారింది. కూలి పని కోసం పొట్ట చేతపట్టుకుని నగరాలు, పట్టణాలకు వలస వచ్చే పల్లెలు ఇప్పుడు జెండాలు చేతపట్టి ఎన్నికల ర్యాలీల్లో జై కొడుతున్నాయి. ఆటపాటలు, కోలాటాలు, డప్పుల దరువులతో అడ్డా కూలీలు ఇప్పుడు ఎన్నికల ప్రచార కార్యకర్తలుగా మారారు. అభ్యర్థులు, నాయకుల వెంట ఇళ్లిల్లు తిరుగుతూ ఓట్లు అడుగుతున్నారు. సభలు, ర్యాలీలను ముందుండి నడుపుతున్నారు. పల్లెల నుంచి వచ్చి...నగరాల్లో అడ్డాకూలీలుగా...భవన నిర్మాణ రంగ కార్మికులుగా పనులు చేసే కూలీలు ఓట్ల వేటలో సీటీలు కొడుతున్నారు. ఉదయాన్నే అడ్డా మీద ఉండాల్సిన పనిలేకుండా ఏకంగా ఇంటి వద్దకే వాహనాలు వచ్చి కూలీలను ప్రచారం కోసం తీసుకురావడం గమనార్హం. రోజువారీగా కూలీలను అడ్డామీదకు వెళ్లి తెచ్చుకోవడం కంటే కొందరు మేస్త్రీల దగ్గర పనిచేసే వారిని ఎన్నికలు పూర్తయ్యేంత వరకు గుత్తకు మాట్లాడుకున్నారు. అడ్డామీద ఉన్నప్పుడు ఒక్కోసారి పనులు దొరక్క తెచ్చిన చద్ది తిని వెళ్లిన కూలీలకు ఎన్నికల పుణ్యమాని ఆ దిగులే లేకుండా పోయింది. ఏ పార్టీ తరపున ప్రచారానికి వెళ్లినా రోజువారీగా రూ.500 వరకు వస్తున్నాయి. పల్లె ప్రాంతాల్లో రోజుకు రూ.250 వరకు కూలీ ఇస్తున్నారు. ఎన్నికల ఉపాధి మార్గంలో మేస్త్రీల దోపిడీ కూడా బాగానే ఉన్నట్లు వర్కర్లు వాపోతున్నారు.

నగరంలో అడ్డాలన్నీ ఖాళీ...

ఖమ్మం నగరానికి చుట్టు పక్కల 50 కి.మీ పైబడిన మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రోజుకు పదివేల మంది వరకు అడ్డా కూలీలు వస్తుంటారు. నగరంలోని పదికి పైగా కూడళ్లలో ఒక్కో అడ్డాపై వంద మొదలు రెండు వేల వరకు కూలీలు ఉంటారు. వీరు భవన నిర్మాణ పనులను ఎక్కువగా

మిగతా 3లో...

అడ్డగోలు మాటలు మానుకో

- నీ అక్రమ సంపాదన చెప్పమంటావా?
- నువ్వు ఒక్కటంటే...నేను వందంట... కానీ సంస్కారం అడ్డుస్తోంది
- రాజకీయాలు శాశ్వతం కాదు... విలువలు కాపాడుకో
- పొంగులేటికి కందాళ హెచ్చరిక



నవతెలంగాణ- నేలకొండపల్లి

తాను గుత్తేదారునంటూ కోట్లు కుమ్మరించి ఓట్లు కొంటానని తనపై చేస్తున్న అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బీఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం నేలకొండపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన హాట్ కామెంట్స్ చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న కాంట్రాక్టు పనులు ఏంటో... అక్రమ సంపాదన ఎంతో తాను వివరంగా చెప్పగలనని, తనను దద్దమ్మ

మిగతా 3లో...

ఖమ్మం అభివృద్ధిని చూసి ఓటేయండి

- నేను..పక్కా లోకల్
- బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్



నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం అభివృద్ధిని చూసి ఓటు వేయండి.. నేను..పక్కా లోకల్ అని బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం ఖమ్మంలోని 50, 55వ డివిజన్లలో కార్పొరేటర్లు రాపర్తి శరత్, మోతారపు శ్రావణి సుధాకర్ అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం అభివృద్ధిని చూసి ఓటు వేయండి.. నేను..పక్కా లోకల్ అని, ఇక్కడే ఉంటా.. నైట్ హాల్ట్ ఖమ్మం. మరి కాంగ్రెస్ అభ్యర్థి నైట్ హాల్ట్ ఎక్కడ అని, నేను భూమి పుత్రుడిని ఇక్కడె పుట్టిన.. ఇక్కడే పెరిగిన ఇక్కడే చదువుకున్న.. నా కట్టే కాలేది ఇక్కడే అని అన్నారు. 70 ఏండ్ల వయసున్నాయన నాపై దుష్ప్రచారాలు చేస్తున్నాడని, ఓటమి భయంతో తుమ్మల నా నామినేషన్ను ఆపాలని చూసిండు అని, ఆయనది ఎప్పుడూ అధర్మ పోరాటమే.. ఎదురొడ్డి పోరాడే సంస్కృతి లేదని ఆరోపించారు. బస్టాండ్ నేను కట్టిస్తే.. ఆయన కట్టిండని ప్రచారం చేస్తున్నాడు.. ఆయన కట్టించిన బస్టాండ్ కట నేను రంగులేయించిన్నట ఇలాంటి అనేక దుష్ప్రచారాలు చేస్తున్నడు తుమ్మల. ఇదెక్కడి రాజకీయమో అర్థం కావడం లేదని, మందికి పుట్టిన బిడ్డను.. నాబిడ్డ అని ముద్దాడతుండు అని విమర్శించారు. ఖమ్మం అభివృద్ధిలో తుమ్మల చేసింది ఏమీ లేదు గుండు సున్నా అని ఆరోపించారు. తుమ్మల తెగిన గాలిపటం లాంటోడు. ఖమ్మంలో నామీద ఓడిపోయి.. పాలేరు పోయిండు.. పాలేరులో ఓడిపోయి... మళ్ల ఖమ్మం వచ్చిండు. నామీద గెలవలేక అనేక దుష్ప్రచారాలు చేస్తున్నడు..అలాంటి వారి మాటలు నమ్మవద్దు అని అన్నారు. మీ ముందు ఖమ్మం అభివృద్ధి మీ ముంగిట ఖమ్మం అభ్యర్థి ఉన్నాడన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, మాజీ ఎమ్మెల్యే బానొత్ చంద్రావతి, దోరేపల్లి రవి కుమార్, పొన్నం వెంకటేశ్వర్లు, పాల నాగేశ్వరరావు, నల్లమోతు వేంకటేశ్వర రావు, పోటు సత్యనారాయణ, బత్తుల మురళీ, పారుపల్లి రాము, కొనకంచి యుగంధర్, వేగినాటి మధు, సాహు, ఆరెంపుల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

భూక్యా వీరభద్రం గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-వైరాటౌన్



సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ శ్రేణులు భూక్యా వీరభద్రం సతీమణి భూక్యా విజయతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గురువారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ నందు ఇంటింటికి తిరుగుతూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భూక్యా వీరభద్రంను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, మాడపాటి మల్లికార్జున్, కంసాని మల్లిక, దెవబత్తిని లక్ష్మీతులసి, దెవబత్తిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కోరం కనకయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

- కొత్త లింగాలలో కాంగ్రెస్ మండల కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-కామేపల్లి



కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి కోరం కనకయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు మూవ్వ విజయబాబు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్‌లు అన్నారు. మండల పరిధిలోని కొత్త లింగాల గ్రామంలో మండల పార్టీ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నరసింహరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కంచుకోటని కోరం కనకయ్య గెలుపు ఖాయమన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో కామేపల్లి మండలం కీలకంగా ఉందని, కార్యకర్తలు కసితో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కనకయ్యతోనే అభివృద్ధి జరిగిందని, మళ్లీ కనకయ్య గెలిస్తే కామేపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలోటీడీపీ జిల్లా నాయకులు తోట కూరి శివయ్య, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, వైస్సార్ టీపీ మండల అధ్యక్షులు సత్తిరెడ్డి, మండల ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, నాయకులు ఏపూరి మహేందర్, దమ్మలపాటి సత్యనారాయణ, మద్దినేని రమేష్ అప్పన పిచ్చయ్య సిరిపురపు రవి, మండల యూత్ అధ్యక్షులు దేవండ్ల రామకృష్ణ, సాంబశివరావు, ఇట్టా శ్రీనివాస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తండ్రి గెలుపు కోసం లింగాల అభిజ్ఞ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మధిర



మధిర మున్సిపాలిటీ పరిధిలోని 15, 22 వార్డ్సులో తన తండ్రి లింగాల కమల్‌రాజు గెలుపు కోసం లింగాల అభిజ్ఞ గురువారం ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా నాన్న లింగాల కమల్ రాజు జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉండి మధిర నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మా నాన్నను అత్యధిక ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తే మధిరను మరింత అభివృద్ధి చేస్తారని ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు 22వ వార్డు కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు మద్యంపై నియంత్రణ

నవతెలంగాణ-ఖమ్మం

స్వేచ్ఛ, న్యాయబద్ద ఎన్నికల నిర్వహణకు మద్యం నియంత్రణపై ఖమ్మం జిల్లాలో ఎక్సైజ్ శాఖచే పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ జి. గణేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ.3,02,400 ల విలువ గల 756 లీటర్ల గుడుంబా, రూ. 1,50,20,000 ల విలువ గల 1,50,200 లీటర్ల ఎఫ్.జె. వాష్, రూ. 5,24,000 ల విలువ గల 1,310 కిలోల నల్ల బెల్లం, రూ.2,25,900 ల విలువ గల 3,012 లీటర్ల టాడి, రూ.42,62,500 ల విలువ గల 3,875 లీటర్ల ఐఎంఎల్, రూ. 2,47,250 ల విలువ గల 989 లీటర్ల బీర్, రూ. 89,100 ల విలువ గల 74.25 లీటర్ల ఎన్డిపిఎల్, రూ. 1,01,50,000 ల విలువ గల 406 కిలోల గంజాయి, రూ. 3 లక్షల విలువైన 10 వాహనాలు, రూ. 30 వేల విలువైన 3 సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. నిఘాను పటిష్టం చేసి, అక్రమ మద్యం రవాణా నియంత్రణకై చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రజల పక్షాన పోరాడే భాస్కర్‌ను గెలిపించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు



నవతెలంగాణ-చింతకాని

ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గం అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ఓటర్లను కోరారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కమ్యూనిస్టులతోనే సాధ్యమని, నిత్యం ప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టులు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఉందని, ప్రజా సమస్యలే తన సమస్యలుగా పోరాడే కామ్రేడ్ పాలడుగు భాస్కర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు, నారాయణ, కిరణ్ బాబు, ఉపేందర్, గడ్డం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి తమ్మినేని ప్రచారాన్ని విజయవంతం చేయండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి

నవతెలంగాణ-కూసుమంచి

మండలంలో నేడు సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని, ఆయా గ్రామాల్లో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి గురువారం ఒక ప్రకటన తెలియజేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు మండలంలోని జుజ్జుల్‌రావుపేట, హట్యతండా, మల్లాయిగూడెం, రాజుతండా, తుమ్మల తండా, గోరీలపాడు తండా, హిరామన్ తండా గ్రామాలలో తమ్మినేని పర్యటన ఉంటుందని తెలిపారు.



అందుకే పార్టీ మారా..

- మాజీ కార్పొరేటర్ మందడపు మనోహర్

నవతెలంగాణ-ఖమ్మం

తోటి కార్పొరేటర్ తిట్టరాని, తిట్లు తిట్టడం వల్లనే మనోవేదనకు గురై బీఆర్ఎస్ పార్టీ మారానని, మనసుకు నచ్చింది చేశానని మాజీ కార్పొరేటర్ మందడపు మనోహర్, 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మీ అన్నారు. గురువారం ఖమ్మంలోని తుమ్మల క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీని వీడి మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరేమని తెలిపారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ.. నా చేత సంతకం చేయించుకున్న ఖాళీ నోటును తిరిగి నాకు ఇవ్వాలన్నారు. నాపై అనుమానపు వేధింపులు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తోటి కార్పోరేటర్లు ఇకనైనా కళ్ళు తెరిచి అధికార అహంకారంతో అక్రమాలకు పాల్పడుతున్న ఉన్న వారిపై వైపు కాకుండా అభివృద్ధి ప్రధాతైన తుమ్మల అనేది నిర్ణయించుకోండన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షులు జావిద్, రమేష్‌రెడ్డి, కమర్తపు మురళి, ముస్తఫా, ఆశ్రిఫ్, పాషా, శేషగిరి, నగేష్ ,ఆనంద్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



డీఆర్ఎస్ కళాశాలలో ఓటర్ల అవగాహన సదస్సు

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని మామిళ్లగూడెంలోని డీఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థులకు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ తేనె నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో ఖమ్మం నగర పాలక సంస్థ పర్యావరణ పర్యవేక్షణ ఇంజనీర్ ఎం.శ్రీనివాస్‌రావు పాల్గొని మాట్లాడారు. ఓటు చాల విలువైనదని, ఓటు హక్కు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని, మనం వేసే ఓటు ఐదు సంవత్సరాలు మన భవిష్యత్తు ఆధార పది ఉంటుందని, మంచి ప్రతినిధి మనకున్న రాజకీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎన్నుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు, ప్రభావాలకులోను కాకుండా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఓటర్ల అవగాహనకు భారత ఎన్నికల సంఘం అనేక రకాల యాప్లను ప్రవేశ పెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు వినియోగించుటకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు 7 రకాల గుర్తింపు కార్డులో ఏది అయినా ఒకటి తప్పక తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ వి. మోహన్‌రెడ్డి, కళాశాల చైర్ పర్సన్ వి.శోభరెడ్డి, ప్రిన్సిపాల్ టి. నాగేశ్వరావు, కళాశాల ఏవో బి. వెంకటకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలు కుటుంబాలు చేరిక

నవతెలంగాణ-కూసుమంచి



మండలంలో బీఆర్ఎస్‌కు మరోసారి షాక్ తగిలింది. జుజుల్ రావుపేట గ్రామ ఉప సర్పంచ్ పడిశాల వెంకటమ్మ, వార్డుమెంబర్ పడిశాల నాగేంద్రతో పాటు 20 కుటుంబాలు గురువారం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరాయి. ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో వారందరికీ పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి నివాసరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, నాగండ్ల నరసింహారావు, కంచర్ల జీవన్ రెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కనతాల నాగయ్య, కనతాల వీరన్న, ఆదూరి శేఖర్‌రెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

తొలిసారి మన్యం గడ్డంపై..

(మొదటిపేజీ తరువాయి)

హెలికాప్టర్ ద్వారా మణు గూరుకు చేరుకొని రాహుల్ గాంధీ గంట సేపు మణుగూరు ప్రాంతంలో జరిగే రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో పోలీసు యంత్రాంగం భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసింది. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటనలో టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే, సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో- కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి రోహిత్ చౌదరి, ముఖ్య రాష్ట్ర నాయకులు, సీపీఐ పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ఆయా మండలాల పార్టీ ఇన్చార్జిలు, బాధ్యులు, జన సమీకరణ పై దృష్టి సారించిన విజయవంతం చేయాలని సన్నహాల్లో నిమగ్నమ య్యారు.

పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

మార్చ్‌లో పాల్గొన్న మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు

నవతెలంగాణ-అశ్వాపురం

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మండలంలో ఎన్నికలు ప్రశాంతకర వాతావరణంలో స్వేచ్ఛగా జరగాలని కోరుతూ జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు గురువారం మణుగూరు డిఎస్పి రాఘవేందర్రావు, సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల ప్రజలకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగవద్దని, రాజ్యాంగం కల్పించిన ఓటు ద్వారా నాయకులను ఎన్నుకోవాలన్నారు. శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని పోలీసులు తెలిపారు..ఈ ఫ్లాగ్ మార్చ్ లో మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, టిఎస్ఎస్‌పి పోలీస్ సిబ్బంది, సీఐఎస్ఎఫ్ బెటాలియన్ సిబ్బంది, ఏడూళ్ల బయ్యారం సి.ఐ శివప్రసాద్ లు కలిసి మొండికుంట గ్రామం మీదుగా మల్లెలమడుగు రామచంద్రపురం నెల్లిపాక బంజర మీదుగా ఆనందపురం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎస్సై సురేష్, కరకగూడెం ఎస్ఐ రాజారాం, ఏడూళ్ల బయ్యారం ఎస్సై సురేష్, ఏ ఎస్ ఐ రాంకీ యాదవ్ సిబ్బంది పాల్గొన్నారు.

అడ్డా కూలీల జేజేలు

మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తుంటారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఏ కూడలిలో చూసినా అడ్డా కూలీలు కనిపిస్తుంటారు. ఎవరైనా వారి ముందు వాహనం ఆపితే చాలు పని కోసం ఎగబడతారు. ఇలా పని కోసం ఎదురుచూసే వాళ్లు గత నెలరోజులుగా పలుచబడ్డారు. ఎన్నికల ప్రచారంలో వారంతా బిజీగా ఉండటంతో అడ్డాలన్నీ బోసిపోయి కనిపిస్తున్నాయి. ఖమ్మంలో అతిపెద్ద కూలీ అడ్డాలు గాంధీచౌక్, ఎన్టీఆర్ కూడలి, జడ్పీ సెంటర్, శ్రీనివాసనగర్, కాల్వొడ్డు...ఇలా అన్నీ ఖాళీగా కనిపిస్తున్నాయి.

పనికి పని...తిండికి తిండి...

అడ్డా కూలీల్లో ఎక్కువ శాతం మందికి గతంలో పనిదొరికేది కాదు. ఏ పని దొరక్కపోతే 11 గంటల వరకు చూసి తిరుగు పయనం అయ్యేవారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు లేనప్పుడు, ఉపాధి పనుల జాబ్ కార్డులు లేని అనేక మంది ఇలా వచ్చేవారు. ఇప్పుడు అడ్డాతో పనిలేకుండా పనికి పని...తిండికి తిండి దొరకుతోంది. ర్యాలీలు, సభలు ఉన్నా...డివిజన్లలో అభ్యర్థుల తరఫున ప్రచారం చేయాలన్నా భారీగా జనం కనబడాలి. పట్టుమని పదిమంది కూడా లేకుండా వెళ్తే జనమే లేని ఆయన/ ఆమె ఇక ఎమ్మెల్యేగా గెలిచినట్టే..అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అందుకోసమైనా కేడర్ లేకున్నా కూలీలనే కార్యకర్తల్లా వాడుకోవడం మినహా అభ్యర్థులు, పార్టీలకు మరో గత్యంతరం లేని పరిస్థితి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రచారంలో ఉండే ఈ కూలీలకు మధ్యాహ్నాం లంచ్ బ్రేక్ ఉంటుంది. ఆ సమయంలో వాళ్లున్న చోటికే భోజన ప్యాకెట్లు వస్తాయి. అభ్యర్థి బిడ్డో భార్యో ఇంటింటికి తిరిగి బట్టప్పజెప్పే కార్యక్రమం చేపడుతారు. ఆ సమయంలో వారితో పాటు మూడు, నాలుగు గంటలున్న కూలీలకు ఒక్కరికి రూ.200 పైనే చెల్లిస్తున్నారు. కోలాట బృందాల్లో ఉన్నవారికి మరో వంద, రెండొందలు అదనంగా ఇస్తున్నారు. చేరికల పేరుతో కొందరిని తీసుకొచ్చి కండువాలు కప్పిస్తున్నారు. అప్పుడు మాత్రం రూ.వెయ్యికి పైనే చేతుల్లో పెట్టి పంపుతున్నారు. సభలు ఉన్న రోజు రూ.250 + బిర్యానీ, పురుషులైతే క్వార్టర్ బాటిల్ సైతం ఇస్తున్నారు.

మేస్త్రీల దోపిడీ..

అడ్డామీద ఉన్నప్పుడు కమీషన్‌లు దండుకుని పనులు చూపించే మేస్త్రీలు ఇక్కడ కూడా అదే పని చేస్తున్నారు. ఒక్కో మేస్త్రీ కింద 50కి పైగా కూలీలుంటే ఆయనే చక్రం తిప్పుతున్నారు. నాయకులు ఆ మేస్త్రీతో గుంపగుత్తగా మాట్లాకుంటున్నారు. ఒక్కో కూలీకి రూ.100 చొప్పున మేస్త్రీ కమీషన్ దండుకొని కూలీలకు మాత్రం రూ.200, రూ.250 మాత్రమే చెల్లిస్తున్నారు. పెద్ద నగరాల్లో రూ.150 దండుకొని రూ.300 నుంచి రూ.500 వరకు ఇస్తున్నట్లు స్థానిక కూలీలు చెబుతున్నారు. మరోవైపు భవన నిర్మాణరంగ కూలీలు ఎన్నికల ప్రచారంలో ఉండటంతో పలు భవనాల నిర్మాణం ఆగిపోగా...కొన్ని మందకొడిగా సాగుతున్నాయని బిల్డర్లు అంటున్నారు.

ఎన్నికల ప్రచారానికి పోతున్నాం.. : రాజు, ఎన్టీఆర్ సర్కిల్ అడ్డా, ఖమ్మం

నెలరోజులుగా ఎన్నికల ప్రచారానికి పోతున్నాం. అడ్డా మీదకు కొంతమందే వస్తున్నారు. మేస్త్రీ దగ్గర గుత్తకు మాట్లాడుకున్నారు. ఆయన చెప్పిన చోటుకు వెళ్తున్నాం. పొద్దున్నే అడ్డా మీదకు రాగానే ఓ ట్రాలీ ఆటో వచ్చి మమ్మల్ని ఎక్కించుకుని పోతుంది. సాయంత్రం మళ్లీ దించుతుంది. అప్పుడైనా...ఇప్పుడైనా మేస్త్రీకి కమీషన్ ఇయ్యాల్సిందే. మా మేస్త్రీ చేతికింద వంద మంది దాకా పనిచేస్తున్నాం. కొందర్ని బీఆర్ఎస్, కొందర్ని కాంగ్రెస్ ప్రచారానికి పంపుతున్నాడు.

అడ్డగోలు మాటలు మానుకో

(మొదటి పేజీ తరువాయి)

అంటూ పొంగులేటి వ్యాఖ్యానిస్తున్నారని, పొంగులేటి ఒకటంటే..తాను వంద అనగలనని, కానీ తనకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. పాలేరులో జరిగిన అభివృద్ధి శూన్యమంటావా... కోట్లాది రూపాయల నిధులతో జరుగుతున్న అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పార్టీ మారినంత మాత్రాన తాను ఏనాడు కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టలేదని, ఏ పని కావాల్సి తన వద్దకు వచ్చినా చేసి పెట్టానని అన్నారు. ప్రగతి భవన్ చుట్టూ తిరిగి కేసీఆర్ కాళ్లకు దండాలు పెట్టి ఈ రోజు టికెట్ రాకపోయే సరికి కేసీఆర్ దయ్యం అయ్యాడా అని ప్రశ్నించారు. ఆయన ఇలాగే పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ప్రజలు చెప్పులతో కొడతారన్నారు. ప్రజల ఆశీర్వాదం తనకే ఉందని, తన గెలుపు ఖాయమని, వార్ వన్ సైడే అన్నారు. ఎమ్మెల్సీ, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ మాట్లాడుతూ పాలేరులో కందాల ఉపేందర్ రెడ్డి ప్రచారం పట్ల ప్రజల్లో మంచి స్పందన వ్యక్తం అవుతుందన్నారు. ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారని ఐదేళ్ల కాలంలో ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుని మమేకమై పనిచేయడమే కారణమన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు ఉపేందర్ రెడ్డి వ్యక్తిగతంగా అందించిన సాయం పాలేరులో ప్రతి ఇంటికి చేరిందన్నారు. ఆయనను తమ కుటుంబ సభ్యుడిగా ప్రజలు భావిస్తున్నారన్నారు. పాలేరుకు టూరిస్టులుగా అరేబియన్ చింతపల్లి కొంగల మాదిరిగా వచ్చి పోయే వారిని నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. పాలేరు పాత కాలువకు 78 కోట్ల రూపాయల వ్యయంతో లైనింగ్ ఏర్పాటు చేసి ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కిందన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ఫిషరీస్ కాలేజీలో ఏర్పాటుతో పాటు రైతులకు అందించిన కరెంటు, నీళ్లు, పంట ఉత్పత్తులకు తగిన మద్దతు ధర చెల్లించడం ద్వారా ఈ ప్రాంత భూములకు రెక్కలు వచ్చాయన్నారు. ఏడు నియోజకవర్గాలకు ఎంపీగా ఉన్న పొంగులేటి ఏనాడు తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని, అటువంటి వ్యక్తి నేడు పాలేరును ఉద్ధరిస్తానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. చంద్రబాబు అరెస్టు సమయంలో పొంగులేటి ఎందుకు ఖండించలేదో తెలపాలని ప్రశ్నించారు. ఆయన ఆంధ్ర ముఖ్యమంత్రి జగన్ బినామీ అంటూ వారి రాజకీయ జగన్నాటకాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. 30వ తేదీన ప్రజలు వీరికి పిండాలు పెట్టడం ఖాయమని అన్నారు. సమావేశంలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి, జిల్లా ప్రచార కోఆర్డినేటర్ యాతాకుల భాస్కర్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్, నాగుబండి శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, భూక్య సుధాకర్, నంబూరి సత్యనారాయణ, కోటి సైదారెడ్డి, ఎన్నబోయిన శ్రీను, గొలుసు రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో పాలడుగు భాస్కర్ ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ

సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ మండలంలోని శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వల్లాపురం, అమ్మపేట, వనంవారికిష్టాపురం, ముత్తారం, పండ్రేగుపల్లి ఖానాపురం, న్యూలక్ష్మీపురం, సువర్ణాపురం, ముదిగొండ, వెంకటాపురం, మేడేపల్లి, కట్టకూరు మాదాపురం, యడవల్లి, పాతలక్ష్మీపురం, గోకినేపల్లి గ్రామాలలో జరిగే పాలడుగు భాస్కర్ ఎన్నికల ప్రచారంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, కార్మిక, కర్షకులు, యువతి, యువకులు, సానుభూతిపరులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్‌లోకి చేరిన జగ్మల్ తండా వాసులు

నవతెలంగాణ-ఖమ్మం

కూసుమంచి మండలం లోక్యాతండా పంచాయితీ జగ్మల్ తండాకు చెందిన గిరిజనులు అధికార బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. తండాల్లోని సుమారు 50కి పైగా కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడియా సెట్రామ్ నాయక్, జిల్లా నాయకులు పెంద్ర అంజయ్య, వార్డు మెంబర్ జర్పుల వెంకన్న ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారందరికీ పొంగులేటి ప్రసాద్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. చేరినవారందరికీ పార్టీలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

లోక్య తండా నుంచి 10 కుటుంబాలు

కూసుమంచి మండలం లోక్యతండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వడియా రాజుతో పాటు మరో పది కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారందరికీ పొంగులేటి ప్రసాద్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆరుతడి పంటల సాగుపై శిక్షణ

నవతెలంగాణ-చింతకాని

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంకు చెందిన అఖిల భారత సమన్వయ పరిశోధన సంస్థ సమగ్ర వ్యవసాయం, రాజేంద్ర నగర్, వ్యవసాయ పరిశోధన స్థానం మధిర, కృషి విజ్ఞాన కేంద్రం వైరా వారు సంయుక్తంగా గురువారం బస్వాపురం రైతు వేదికలో రైతులకు వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ కె. రుక్మిణి దేవి, వ్యవసాయ పరిశోధన స్థానం, మధిర వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కెవికె డాక్టర్ శైలజ, డాక్టర్ ప్రగతి కుమారి, శాస్త్రవేత్తలు డాక్టర్ జీ. కిరణ్‌రెడ్డి, డాక్టర్ టి. భరత్, ఫణి శ్రీ, డాక్టర్ అలీబాబా, మండల వ్యవసయాధికారి పల్లెల నాగయ్య, వ్యవసాయ విస్తరణ అధికారుల అయేషా, రజిత, హరికృష్ణ, కార్తిక్, గోపీ, రైతులు పాల్గొన్నారు.

'ఈపీఎస్ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

దేశవ్యాప్తంగా ఈపీఎస్ పెన్షనర్లు 70 లక్షల మంది ఉన్నారని, వారిలో సగం మందికి వెయ్యి రూపాయల పెన్షన్ కూడా అందటంలేదని, కనీస పెన్షన్ రూ.9000లకు పెంచి పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈపీఎస్ జిల్లా కన్వీనర్ టీఎన్.రావు, రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరీ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం ఎల్.గోపీచంద్ అధ్యక్షతన ఈపీఎఫ్ఓ కార్యాలయం ముందు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈపీఎస్ పెన్షనర్ల జీవన పరిస్థితి దుర్భరంగా ఉందని, అతి తక్కువ పెన్షన్‌తో జీవిస్తున్నారని వారి చివరి జీతంలో 50% తో పాటు కరువుబత్తెం చెల్లించి తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం పెన్షనర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అసిస్టెంట్ కమిషనర్‌కి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు మల్లికార్జునరావు, గణపతి, మధుసూధనరావు, శివన్నారాయణ, మోహన్, జానయ్య, ఝాన్సీ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

తొలిమెట్టు అమలు తీరు పరిశీలన

బోనకల్ : విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న తొలిమెట్టు (ఎఫ్ఎల్ఎన్), ఉన్నతి కార్యక్రమాల అమల తీరును జిల్లా మానిటరింగ్ అధికారుల బృందం మండలంలోని వివిధ పాఠశాలలను గురువారం సందర్శించి పాఠశాలల్లో కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఖమ్మం డైట్ కళాశాల ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో డైట్ కళాశాల లెక్చరర్స్ వైజికే మూర్తి, కే.సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో ముష్టికుంట్ల ఉన్నత పాఠశాల, బోనకల్లు ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ ఎల్ ఎన్, ఉన్నతి కార్యక్రమాలను, విద్యార్థుల ప్రగతిని, ఉపాధ్యాయుల బోధనా తీరును, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి దామాల పుల్లయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కొనకల్ల భాగ్యలక్ష్మి, సదాబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో జన బలానికి.. ధనబలానికి మధ్య పోటీ

- **సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం**
- **గ్రామాలలో తమ్మినేనికి ఘన స్వాగతం**

నవతెలంగాణ-తిరుమలాయపాలెం



ఈనెల 30న పాలేరులో జరుగుతున్న ఎన్నికల్లో ధన బలానికి, జన బలానికి మధ్య పోటీ జరుగుతుందని, ఈ ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరటం ఖాయమని సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. గురువారం మండలంలోని కాకరవాయి, జూపెడ, బచ్చోడు, హస్నాబాద్, సుబ్లేడు గ్రామాలలో విస్తృతంగా జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, మంగళహారతులు, పూలమాలలతో తమ్మినేనికి జనం నీరాజనం పలికారు. ఆయా గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో బూర్జువా పార్టీలు భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించేలా, ప్రజాస్వామ్య విలువలను మంట కలిసేలా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులు రాజకీయాలలో చేరి కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. స్వార్థ యోజనాల కోసం అధికార దాహంతో పూటకో పార్టీ మారుతూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ వ్యక్తులు చట్టసభలకు వెళ్లడంతో పేదల సమస్యలు పట్టింపు లేదన్నారు. అసెంబ్లీలో ఏనాడు ప్రజా సమస్యలపై గల మెత్తని వారిని, అవకాశవాదం, డబ్బు మదం, అహంకారంతో రంగులు మార్చే రాజకీయాలను రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. పాలేరు ఎన్నికల్లో అవకాశవాద, కార్పొరేట్ వ్యక్తులు పోటీ చేస్తున్నారని, వారు గతంలో ఏ పార్టీలో ఉన్నారో, నేడు ఏ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారో, రేపు మరే పార్టీలోకి చేరుతారో చెప్పుకోలేని, నమ్మకం లేని పరిస్థితుల్లో వారు ఉన్నారన్నారు. జనం సమస్యలు మరచి నిద్రపోయే వ్యక్తులకు ఓటు అనే ఆయుధాన్ని ఇవ్వడం వల్ల ప్రయోజనం శూన్యమన్నారు. జనం వెన్నంటే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నికరంగా నిలుస్తున్న తనకు ఓటు వేసి గెలిపించడం ద్వారా చట్టసభలలో ప్రజావాణి వినిపిస్తానన్నారు. రాజకీయాలంటేనే పరిచయం లేని వ్యక్తి 2014లో సీపీఐ(ఎం) దయతో ఎంపీగా ఎన్నికై డబ్బు అహంకారంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ సీట్లను గెలిచి తీరుతానని శబదాలు చేసే వ్యక్తి, ముందు తన గెలుపు సంగతి ప్రశ్నార్థకంగా మారుతున్న విషయాన్ని గ్రహించుకోవాలన్నారు. పాలేరు ప్రజలు చాలా చైతన్యవంతమైన వారని నీ ఊసరవెల్లి రాజకీయాలను ఇక్కడ పాలేరులో సాగనీయమని, ఇట్లాంటి జంపు జిలానీలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. పార్టీల విధానాలు, సిద్ధాంతాలపరంగా జనం కోసం చిన్ననాటి నుండి తెలంగాణ సాయుధ పోరాటంలో ఉద్యమించి స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం నుంచి వచ్చి నన్ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయాలన్నారు. ప్రజా సమస్యలపై సమగ్రమైన అవగాహన కలిగి జిల్లా సమగ్ర అభివృద్ధికై ఐదు నెలలపాటు పాదయాత్రలు చేయడమే కాక దళిత వాడల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్రలు చేశారన్నారు. ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు పేరుతో డిజైన్ చేసి దాని సాధన కోసం 4000 కిలోమీటర్లకు పైగా సుదీర్ఘంగా పాదయాత్రలు చేసి ప్రజల మనసులను గెలుచుకున్నారన్నారు. పార్టీలను పక్కనపెట్టి తమ్మినేని పట్ల విశ్వాసంతో పాలేరుప్రజలు ఓట్లు వేసేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. గతంలో ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే పెళ్లిళ్లు పేరంటాలకు వెళ్లడం తప్ప తాను చేసింది ఏమీ లేదన్నారు. ఏనాడు దళిత గిరిజనుల సమస్యలు, ఉపాధి కూలీలు, రైతులు, నిరుద్యోగుల సమస్యలపై పనిచేసిన వ్యక్తి కాదన్నారు. మరో వ్యక్తి డబ్బు అహంకారంతో ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు ఎస్‌డీ. జియవుద్దిన్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్, అంగిరేకుల నరసయ్య కొత్తపల్లి వెంకన్న, బింగ్ రమేష్, వశపంగు వీరన్న, పల్లి నాగన్న, పప్పుల ప్రసాద్, మోటపల్లి శ్రీను, పల్లి రమేష్, అన్న బత్తుల సత్తిబాబు, పురం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఓబి బ్రిడ్జి స్థలాల ఆక్రమణ

- **చోద్యం చూస్తున్న అధికారులు**
- **ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధి**

నవతెలంగాణ-బోనకల్



మండల కేంద్రంలోని ఆర్ఓబి బ్రిడ్జి కింద స్థలాలను ఆక్రమించుకునేందుకు పాత కిరాయి వ్యాపారస్తులు పోటీలు పడుతున్నారు. పాత కిరాయి వ్యాపారస్తుడు తన డబ్బా కొట్టును తీసుకువచ్చి బ్రిడ్జి కింద గురువారం పెట్టడంతో పెద్ద దుమారం లేచింది. బోనకల్ గ్రామానికి చెందిన జూపల్లి వెంకటేశ్వర్లు మండల కేంద్రంలోని ఓ షాపుని కిరాయికి తీసుకొని షాపు నిర్వహించుకుంటున్నాడు. మరోవైపు ముష్టికుంట్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ప్రతిరోజు 500 రూపాయలు కూలి ఇస్తూ నాలుగు చక్రాల బండిపై పండ్ల వ్యాపారం చేయిస్తున్నాడు. దాదాపు రెండు నెలల నుంచి ఈ తతంగమంతా నడుస్తూ ఉంది. రెండు సంవత్సరాల క్రితం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ ఆర్ఓబి బ్రిడ్జి కింద అక్రమ కట్టడాలను, కిరాయి షాపులను తొలగించి బ్రిడ్జి కింద ప్రజలకు ఉపయోగపడే విధంగా తయారు చేయించారు. కాని కొంతమంది కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు మరల ఆర్ఓబి బ్రిడ్జి కింద స్థలాలను ఆక్రమించే వారికి నేరుగా మద్దతు తెలుపుతున్నారు. బోనకల్లుకు చెందిన ఓ మండల ప్రజా ప్రతినిధి కిరాయిదారులను ప్రోత్సహిస్తూ ఆర్ఓబి స్థలాల ఆక్రమణలను యదేచ్ఛగా ప్రోత్సహిస్తున్నాడు. ఆర్ఓబి స్థలాలు ప్రస్తుతం ఎంతో సుందరవణంగా తయారై మండల ప్రజలందరికి ఉపయోగపడుతుండగా కొంతమంది స్వార్థపరులు, రాజకీయ నాయకులు మరల కిరాయిదారులను ప్రోత్సహిస్తున్నారు. ఓ వ్యక్తి అరటిపండ్లు పెట్టుకొని చిరు వ్యాపారం చేసుకుంటుండగా గతంలో ఆర్ఓబి స్థలం కిరాయిదారుడు షేక్ జానీ ఆ స్థలం నాదని ఓ డబ్బా కొట్టు తీసుకువచ్చి గురువారం తెల్లవారుజామున ఆర్టీసీ బస్సులు ఆగే స్థలం వద్ద పాత కిరాయి స్థలంలో వేశాడు. గత కొన్ని రోజులుగా ఓ వ్యక్తి అక్కడ కేవలం అరటి పండ్లు పెట్టుకొని వెళ్లిపోతున్నాడు. షేక్ జానీ అతని భార్య, ఇద్దరు కుమార్తెలు వచ్చి ఆ యువకుడు పై దాడికి యత్నించారు. దీంతో పెద్ద ఎత్తున వివాదం జరిగింది. పోలీసుల రంగ ప్రవేశం చేశారు. షేక్ జానీ కుటుంబం పోలీసులను కూడా లెక్కచేయకుండ ఆ యువకుడుపై చెలరేగారు. దీనికంతటికీ కారణం జూపల్లి వెంకటేశ్వర్లు ప్రతిరోజు నాలుగు చక్రాల బండి మీద పండ్ల వ్యాపారం కోసం ఓ వ్యక్తికి రోజుకు 500 రూపాయలు ఇచ్చి కిరాయి వ్యాపారం చేయించటమేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ కిరాయి వ్యాపారికి ఓ మండల ప్రజా ప్రతినిధి బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చెందిన నాయకులు మద్దతుగా నిలవటమే. మండల అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. స్వయంగా ఓ మండల ప్రజా ప్రతినిధి కిరాయి దారుల ఆక్రమణలను ప్రోత్సహిస్తూ ఘర్షణలకు కేంద్ర బిందువుగా మారటం విశేషం.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పిండిప్రోలు గ్రామపంచాయతీ శివారు గ్రామీమైన పాపాయిగూడెం గ్రామానికి చెందిన రేపాకుల రాజు (38) అతనికి భార్య అరుణ ఒక కూతురు కుమారుడు ఉన్నారు. రాజు పాపాయిగూడెం నుండి పిండిప్రోలు వస్తుండగా వరంగల్ ఖమ్మం హైవే రోడ్డుపై వరంగల్ నుండి ఖమ్మం వైపు అతివేగం వస్తున్న కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాజుమృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి.

నేత్రదానం అభినందనయనీయం

నవతెలంగాణ-కొణిజర్ల

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సానుభూతిపరుడు చింతపల్లి పుల్లయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందడంతో కుటుంబ సభ్యులు పుల్లయ్య నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి అందించారు. దింతో ఖమ్మం నేత్రనిధి సభ్యులు గురువారం గ్రామానికి వచ్చి పుల్లయ్య తండ్రి మోషకు మెమోంటోతోపాటు ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేత్రనిధి సభ్యులు జి. వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, జట్ల ఆనందరావు, జట్ల రవి, కావూరి సత్యం, మండల కమిటీ సభ్యులు చింతపల్లి ప్రసాద్, హరిచంద్, నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

19న ఖమ్మంలో ఎన్నికలు.. మన కర్తవ్యాలు అంశంపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణ పీపుల్స్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఓయాసిస్ ఫంక్షన్ హాల్ మమత రోడ్‌లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు మన కర్తవ్యాలు అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నామని సిసిపి నాయకులు డాక్టర్ ఎంఫ్.గోపీనాథ్, డాక్టర్ ఎలమంచిలి రవీంద్రనాథ్, డాక్టర్ బారవి, ఐవి.రమణరావు, మువ్వా శ్రీనివాస్ తెలిపారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు మన కర్తవ్యాలు అంశంపై అవగాహన సదస్సు సన్నాహక సమావేశం గురువారం ఖమ్మంలోని కెమిస్ట్రీ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా ప్రొఫెసర్ జి. హరగోపాల్, (టిపిజెఏసి రాష్ట్ర కన్వీనర్) పాశం యాదగిరి, సీనియర్ జర్నలిస్టు, తదితరులు హాజరవుతున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. టీపిజేఏసీ కన్వీనర్ దేవిరెడ్డి విజయ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సిసిపి నాయకులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, యూనిట్ ఆఫ్ మాల నాయకులు గుంతటి వీరభద్రం, టిపి జేఏసీ కో కన్వీనర్స్ టి.వేణు, డి.రమేష్, టిపిజేఏసి రాష్ట్ర నాయకులు చిర్రా రవి, టిపిజెఏసి జిల్లా నాయకులు పూర్ణచంద్ర ప్రసాద్, కే రామ్మోహన్, పెరుగు వెంకటరమణ, దాసరి శ్రీను, నరేందర్, ముస్లిం జేఏసీ నాయకులు అబ్దుల్ రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండా సైనికుడు భూక్యా వీరభద్రంను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు

నవతెలంగాణ-వైరాటౌన్

అధికారం, పదవులు కోసం చొక్కాలు మార్చినంత ఈజీగా పార్టీ జెండాలు మారుస్తున్న తరుణంలో సిపిఐ(ఎం) సిద్ధాంతం, ఆశయాల సాధన కోసం స్థిరమైన రాజకీయాలు చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఎర్రజెండా సైనికుడు భూక్యా వీరభద్రంకు ఓట్లు వేసి గెలిపించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు కోరారు. బుధవారం రాత్రి వైరా మండలం పాలడుగు, వల్లాపురం, అష్టగుర్తి, గొల్లెనపాడు గ్రామాల్లో వైరా అసెంబ్లీ సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో అభ్యర్థి భూక్యా వీరభద్రంకు వీర తిలకం దిద్ది, పూలమాలలు వేసి, పూల వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ



మాట్లాడుతూ నేటి సమాజంలో కమ్యూనిస్టుల అవసరం పెరిగిందని, కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని, దోపిడీ, అణిచివేత, దౌర్జన్యాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్న సిపిఐ(ఎం) పార్టీని ప్రజలు ఆదరించాలని, భూక్యా వీరభద్రంను ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, ప్రజలకు ఏం కష్టం వచ్చినా అండగా ఉంటానని, స్వచ్ఛమైన రాజకీయాలు చేస్తూ కేసులు, నిర్బంధాలను భరిస్తూ అంకితభావంతో ప్రజల కోసం పోరాడుతున్న తన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు బొంతు సమత, బాజోజు రమణ, తూము సుధాకర్, నల్లమోతు వెంకటనారాయణ, కిలారు శ్రీనివాసరావు, షేక్ షైనాబి, కిలారు లక్ష్మి, బాణాల శ్రీనివాసరావు, పారుపల్లి కృష్ణారావు, కొణిదన కోటేశ్వరరావు, వనమా చిన్న సత్యనారాయణ, షేక్ మజీద్, అమరనేని వెంకటేశ్వరరావు, చిత్తారు నాగరాజు, గుడిమెట్ల మోహనరావు, తాళ్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో పొంగులేటిని గెలిపించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

నవతెలంగాణ- ఖమ్మం



ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ ఉమ్మడి అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పాలేరులో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కోరారు. రాష్ట్రంలో, దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో కాంగ్రెస్తో కలిసి పోటీ చేస్తున్నామని, పొత్తు ధర్మాన్ని ప్రతి కార్యకర్త పాటించాలని కోరారు. సీపీఐ ఖమ్మంరూరల్ మండల సమితి సమావేశం గురువారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో పుచ్చకాయల సుధాకర్ అధ్యక్షతన జరిగిన జరిగింది. ఈ సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ పాలేరు నియోజక వర్గంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్, సిపిఐ కలిసి సమన్వయంతో పని చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, కార్యవర్గ సభ్యులు అజ్మీర రామ్మూర్తి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కందాళ దీపిక ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కూసుమంచి



మండలంలోని గట్టుసింగారం గ్రామం, గైగొల్లపల్లి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి పెద్ద కుమార్తె దీపికా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కారు గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డిని మరొక్కసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ప్రసాద్‌రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



మండలంలోని పెద్దతండా పంచాయతీ పరిధిలోని సాయినగర్ -2కు చెందిన గండమల్ల ప్రమీల రాణి గురువారం అకాల మరణం చెందారు. ప్రమీల రాణి మృతదేహాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు దినకరన్, వరుణ్, ప్రియాంకలను ఓదార్చి పరామర్శించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలకు మోసపోవద్దు

కారేపల్లి మండలంలో బానోత్ మదన్‌లాల్ ప్రచారం

నవతెలంగాణ-కారేపల్లి



మాయమాటలు, మోస పూరిత చేష్టలకు మోసపోవద్దని వైరా బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అన్నారు. గురువారం కారేపల్లి మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పాటిమీది గుంపు లోని రామాలయంలో కొబ్బరికాయ కొట్టి ప్రచారాన్ని ప్రారంభించిన బానోత్ మదన్‌లాల్ మండలంలో అనేక గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలిశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు. రైతు బంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్. సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, మర్సకట్ల రోషయ్య, ప్రముఖన్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సండ్ర విజయాన్ని కాంక్షిస్తూ తనయుల ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు

పట్టణంలోని శాంతి నగర్‌లో సత్తుపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రజా నేత సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ గురువారం వారి తనయులు సండ్ర భార్గవ్, తేజలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో. రైతు సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, ఎంపీటీసీ కొండూరు కిరణ్ కుమార్, కొరకొప్పు ప్రసాద్, కొత్తపల్లి వెంకట్, బొప్పన రామారావు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, శాంతినగర్ యూత్ , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పువ్వాడ గెలిస్తేనే ఖమ్మం మరింత అభివృద్ధి

- హోం మంత్రి మహమూద్ అలీ

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మంలో పువ్వాడ విజయాన్ని కాంక్షిస్తూ హెూంమంత్రి మహమూద్ అలీ, ఎంపీ నామ నాగేశ్వరరావు నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. ఖమ్మంలో పువ్వాడను గెలిపించి, అసెంబ్లీకి పంపిస్తే ఖమ్మాన్ని మరింత అభివృద్ధి చేస్తాడని వారు అన్నారు. పువ్వాడ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని37, 38, 39, 40, 41, 27వ డివిజన్ పరిధిలోని ఖిల్లా, కమాన్ బజార్, కాస్బా బజార్, బీకే బజార్, రాతి దర్వాజ, నిజాం పేట, శుక్రవారిపేట, బోనకల్ రోడ్, సెంట్ మేరీ స్కూల్, ముస్తఫా నగర్ వరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహిస్తూ రోడ్ షో చేపట్టారు. పువ్వాడకు మద్దతుగా వారి తనయుడు పువ్వాడ నయన్ రాజ్ రావడంతో బైక్ ర్యాలీ హైలెట్‌గా నిలిచింది. యువకులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని, బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా పలు కూడళ్లలో హెూం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని స్థానాలు బీఆర్ఎస్ పార్టీ గెలుచుకుంటుందని అని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పదేళ్లలో ముస్లిం మైనార్టీల అభివృద్ధికి అద్భుతంగా పని చేసిందన్నారు. ముఖ్యంగా ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో ఉన్న ఖమ్మంలో పువ్వాడకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకోల్లు నీరజ, ముస్లిం నేతలు, మైనార్టీ ప్రముఖులు, సీనియర్ నేతలు, కార్పొరేటర్‌లు, నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

ఇంటింటి ప్రచారంలో పువ్వాడ సతీమణి

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరంలోని 12వ డివిజన్‌లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సతీమణి పువ్వాడ వసంత లక్ష్మీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం నగర ప్రజలకు అన్ని మౌళిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ కే తమ ఓటు వేసి మళ్ళీ గెలిపించాలని కోరారు. హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి

నవతెలంగాణ-కల్లూరు



సత్తుపల్లి నియోజకవర్గంలో మహిళా ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాను అని సిపిఐ, తెలుగుదేశం బలపరచిన కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఓటర్లను అభ్యర్థించారు. గురువారం మండల పరిధిలోని రామకృష్ణాపురం, ఎర్ర బంజర, బత్తులపల్లి, కప్పల బంధం, లక్ష్మీపురం, పుల్లయ్య బంజర, గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడళ్లో ఆమె మాట్లాడారు. 10 సంవత్సరాల అవకాశమిస్తే కనీసం ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా ప్రజా సమస్యలు గాలికి వదిలేసారన్నారు. రుణమాఫీ, దళిత బంధు, బీసీ బందు, ఈ పథకాలన్నీ అమలు చేస్తానని చెప్పి బంగారు తెలంగాణగా మారుస్తానని వాగ్దానం చేసి మరిచారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చెప్తున్నారు ఆరు గ్యారెంటీ పథకాలను 100 రోజుల్లో అమలు చేసి చూపిస్తానని, ఒక్క అవకాశం ఇస్తే ప్రజలకు సేవ చేస్తానని కోరారు. ఈ కార్యక్రమంలో అత్తునూరి రంగారెడ్డి, పెద్దబోయిన నరసింహారావు, సిపిఐ నాయకులు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై మాట్లాడే వ్యక్తినే ఎమ్మెల్యేగా గెలిపించండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రమణారెడ్డి, తమ్మినేని తనయుడు సంఘమిత్ర

నవతెలంగాణ-కూసుమంచి



ప్రజా సమస్యలపై అవగాహన ఉండి, ఆ సమస్యలను అసెంబ్లీలో మాట్లాడే వ్యక్తులనే పాలేరు అసెంబ్లీ నుండి గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, తమ్మినేని వీరభద్రం కుమారుడు సంఘమిత్ర కోరారు. గురువారం మండలంలోని నాయకన్‌గూడెం గ్రామంలో తమ్మినేని వీరభద్రం గెలుపు కోసం, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంట్రాక్టు పనులు చేసుకుని, వ్యాపారాలు చేసుకుంటూ, అధిక లాభాలు పొందే వ్యక్తులకు ప్రజా సమస్యలపై అవగాహన ఉండదని, ప్రజా సమస్యలపై అవగాహన లేని వ్యక్తులను గెలిపిస్తే ప్రజలకు నష్టం వాటిల్లుతుందని, ప్రజా సమస్యలపై మాట్లాడి, పోరాడే వ్యక్తులు అసెంబ్లీకి పంపితే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తమ్మినేని వీరభద్రాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల్లకొండ సభ్యుడు పందిరి వీరారెడ్డి, సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి కర్ణబాబు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ వార్డు, మాజీ వైస్ సర్పంచ్‌లు కంచర్ల జగన్మోహన్‌రెడ్డి, గడ్డం మురళి, మేకల ఉప్పయ్య, సింగం సోమయ్య, ఎస్.కె ఖాసిం, సింగం కృష్ణంరాజు, గడ్డం పవన్, చెట్ల శీను, ఆసీమేకల నాగేశ్వరరావు, యాదగిరి, సంగమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరాచక శక్తులకు, అభివృద్ధి ఆటంకులకు బుద్ధి చెప్పాలి

- అధికారంలోకి వచ్చేది మళ్లీ మేమే
- బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు

నవతెలంగాణ -ఎర్రుపాలెం



భట్టి విక్రమార్కుని మూడుసార్లు శాసనసభ్యులుగా గెలిపిస్తే ఆయన రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకున్నారు తప్ప, ప్రజలకు చేసింది ఏమీ లేదని, అరాచక శక్తులకు, అభివృద్ధి ఆటంకులకు త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో ప్రజలందరూ బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లింగాల కమల్ రాజు ఘాటుగా విమర్శించారు. గుంటుపల్లి, గోపవరం, భీమవరం, అయ్య వారి గూడెం, మామునూరు, రాజుల దేవరపాడు గ్రామాలలో గురువారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలన చూశామని, 10 సంవత్సరాలలో కాంగ్రెస్ చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను కెసిఆర్ నాయకత్వంలో చేసి చూపించారని అన్నారు..మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని, తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పిటిసి శీలం కవిత, పార్టీ వైస్ ఎంపీపీ రామకోటేశ్వ రరావు, మండలాధ్యక్షుడు పంబి సాంబశివరావు, సర్పంచులు కోట శ్రీనివాసరావు, మొగిలి అప్పారావు, ఎంపీటీసీ సభ్యులు సంక్రాంతి కృష్ణారావు, సొసైటీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ నడుపుతూ భట్టి వినూత్న ప్రచారం

నవతెలంగాణ-మధిర



సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గురువారం ట్రాక్టర్ నడుపుతూ వినూత్న ప్రచారం మధిర మండలంలో నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారానికి జననిరాజనం లభించింది. అడుగున ప్రజలు ఘనంగా స్వాగతం పలికి తమ మద్దతును ప్రకటించారు. పలు కుటుంబాలు ఆ పలు పార్టీకి రాజీనామా చేసి భట్టి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నియోజకవర్గంలో రోజురోజుకు పెరిగిపోతున్న చేరికల పర్వం బిఆర్ఎస్‌ను కలవరపరుస్తున్నది. మండలంలోని రామచంద్రపురం, జాలిముడి, మల్లారం, రొంపి మల్లారం, వంగవీడు, కిష్టాపురం, సిరిపురం, వెంకటాపురం, ఆత్కూరు, నక్కలగరువు గ్రామాల్లో ఎన్నికల ప్రచార నిర్వహించడానికి విచ్చేసిన భట్టి విక్రమార్కకు మంగళ హారతులతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. భట్టి ఎన్నికల ప్రచారంలో జాలిముడి, రామచంద్రపురం ఆత్కూరు గ్రామాలు జనసంద్రంగా మారాయి. కమ్యూనిస్టులు, తెలుగుదేశం శ్రేణులు భట్టి విక్రమార్కకు మద్దతు ప్రకటించి జై కొట్టారు. ఎన్నికల ప్రచార ర్యాలీలో మహిళలు, యువత, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల బలమేంటో... ఈ ఎన్నికల్లో నిరూపిద్దాం

- ఒక్కొక్కళ్లు తుపాకీ గుండులా, సివంగిలా తయారవ్వాలి
- పోరాడితేనే మన బతుకులు మారతాయి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు పుణ్యవతి

నవతెలంగాణ-సత్తుపల్లి



కమ్యూనిస్టుల బలమేంటో ఈ సార్వత్రిక ఎన్నికల ద్వారా నిరూపించుకుందామని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు ఎస్.పుణ్యవతి ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సత్తుపల్లి అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి విజయాన్ని కాంక్షిస్తూ గురువారం సత్తుపల్లి మండలంలోని తాళ్లమడ, సిద్దారం, గౌరిగూడెం, సదాశివునిపాలెం, తుంబూరు, కిష్టాపురం, నారాయణపురం, బేతుపల్లి, గంగారం గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పుణ్యవతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఆమె ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కమ్యూనిస్టులకు బలం తగ్గిపోయిందనే భావనలో బూర్జువా పార్టీలు ఉన్నాయన్నారు. కమ్యూనిస్టుల బలం తగ్గలేదనే విషయాన్ని ఈ ఎన్నికల్లో మనం నిరూపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఒక తుపాకీ గుండులా, ఒక సివంగిలా ప్రజల్లోకి వెళ్లాలన్నారు. మన కుటుంబాల ఓట్లతో పాటుగా మన బంధువులు, స్నేహితుల ఓట్లను కూడా ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో మన అభ్యర్థులకు వేసేలా ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటేనే ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వాలను నిలదీస్తారనే విషయం ప్రజల్లోకి తీసుకెళ్లాన్నారు. కనీస వేతన చట్టాలు అమలు కావడం లేదన్నారు. పనికితగ్గ కూలి గిట్టడం లేదన్నారు. ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేశారన్నారు. ఉపాధి కూలి రూ. 100 దాటడం లేదన్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే పోరాటాల ద్వారానే అవి సాధ్యపడతాయన్నారు. అడగందే అమ్మైనా అన్నం పెట్టదన్న సామెతలా మనం ఉద్యమం చేస్తేనే పాలకులు దిగివస్తారన్నారు. గతంలో నిర్వహించిన అనేక పోరాటాల ద్వారానే మనం అనేక హక్కులు, చట్టాలను సాధించుకున్న విషయాన్ని పుణ్యవతి గుర్తు చేశారు. సత్తుపల్లి అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి మాట్లాడుతూ ఎన్నడూ ప్రజల మధ్యకు రాని వాళ్లొచ్చి మనల్ని ఓట్లడుగుతున్నారన్నారు. ఏనాడైనా ప్రజల సమస్యలపై ఉద్యమాలు చేసి కేసులై, జైలుకు వెళ్లిన ఉదంతాలు వాళ్లకు ఏనాడైనా జరిగాయా అని ప్రశ్నించారు. ఎక్కడ ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారో అక్కడ కమ్యూనిస్టు ప్రత్యక్షమవుతాడన్నారు. నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరితపించే నిత్య శ్రామికుడు కమ్యూనిస్టేనని భారతి స్పష్టం చేశారు. ప్రజల కోసం పాటుపడే కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలన్నారు. కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉన్ననాడే ప్రజల బాధలు ప్రభుత్వాలకు తెలుస్తాయన్నారు. అనేక పోరాటాలు చేసిన ఉద్యమ చరిత్ర తనకు ఉందని భారతి అన్నారు. సత్తుపల్లి అసెంబ్లీ స్థానం సీపీఐ(ఎం) తరపున పోటీచేస్తున్న నాకు సుత్తీ కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని భారతి ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాస్, రావుల రాజబాబు, బాలబుచ్చయ్య, ఐద్వా జిల్లా నాయకురాళ్లు మెరుగు రమణ, జాజిరి జ్యోతి, పాకలపాటి ఝాన్సీ, శీలం పకీరమ్మ, తెనాలి పుష్ప. నాయకులు కువ్వారపు లక్ష్మణరావు, రవి, శ్రీను, రాములు, పాఠాన్ రోష్ని పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే పేదలకు న్యాయం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని

నవతెలంగాణ-తిరుమలాయపాలెం



అసెంబ్లీలో కమ్యూనిస్టులు ఉంటేనే పేదలకు న్యాయం జరుగుతుందని, కాంట్రాక్టర్లను, పారిశ్రామికవేత్తలను గెలిపిస్తే వారి స్వార్థం వారే చూసుకుంటారుగానీ ప్రజల సమస్యలు వారికి పట్టవని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు తెలిపారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో కమ్యూనిస్టులు ఉంటేనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని, అందుకనే కమ్యూనిస్టులకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, గ్రామ శాఖ కార్యదర్శి పప్పుల ఉపేందర్, నాయకులు దొండేటి ఆనందరావు, మండల కమిటీ నాయకులు పప్పుల ప్రసాద్, నగడ సురేష్, దొండేటి నిర్మల్‌రావు, పప్పుల చిన ఉపేందర్, గుడివాడ నవీన్, దొండేటిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశా



- బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య
- ఊరూరా సండ్రకుకు ఘన స్వాగతం

నవతెలంగాణ-పెనుబల్లి

సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి శక్తి వంచన లేకుండ అభివృద్ధి ఫలాలను అందించానని, మరింత అభివృద్ధికి తమ ఓటు ద్వారా అవకాశం కల్పించాలని బిఆర్ఎస్ సత్తుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ఓటర్లను అభ్యర్థించారు. గురువారం పెనుబల్లి మండలంలో అడివిమల్లెల, కోండ్రుపాడు, సూరయ్య బంజర్ పాత, కొత్త కారాయి గూడెం, గణేష్ పాడు, మరలకుంట కందిమల్ల వారి బంజర్‌లో ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మేళ తాళాలతో, పూల మాలలతో సండ్రాకు ఘన స్వాగతం పలికారు. దళిత బంధు పథకంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన హామీలను ఎన్నికల తర్వాత అమలుపరచుకుంటూ పోతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలుపరిచి చూపుతామని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కానీ హామీలను గుప్పిస్తూ ప్రజలను మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వంపై అనేక తప్పుడు వ్యాఖ్యలు చేస్తోందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, మందడపు అశోక్‌కుమార్, తాళ్లూరు శేఖర్‌రావు, బెల్లంకొండ చలపతి, నరుకుల్ల సత్యనారాయణ, చింతనిప్పు సత్యనారాయణ, చీకటి మోహన్‌రావు దొడ్డపనేని రవి శ్రీదేవి పాల్గొన్నారు.



సండ్ర గెలుపు కోసం

ఎంపీ బండి పార్థ సారథిరెడ్డి ప్రచారం

తల్లాడ : సత్తుపల్లి నియోజకవర్గ, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ తల్లాడ మండలంలో గురువారం ఎంపీ బండి పార్థసారథిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజక వర్గంలో మౌలిక నెలకి సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే ఎంతో కృషి చేశారని, నియోజకవర్గ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. తల్లాడ, పినపాక, ముద్దనూరు ,కలకోడి మా, బస్వాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. తల్లాడ పట్టణంలో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తల్లాడ పట్టణంలో ముస్లిం, కబరస్తాన్ అభివృద్ధి కోసం సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికి ప్రయోజనం పొందేలా సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గంలో గత 15 సంవత్సరాలుగా అందుబాటులో ఉంటూ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ మీ కుటుంబ సభ్యునిగా ఉండే సండ్ర వెంకట వీరయ్యను ఈ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి సభ్యురాలు దేశాల ప్రమీల, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి. బద్దరాజు, వీరమోహన్‌రెడ్డి, దుగ్గిదేవర వెంకటలాల్, మండల కోఆప్షన్, సభ్యుడు షేక్ యూసఫ్, సొసైటీ డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి అభివృద్ధి జరగాలంటే 'సండ్ర'కే ఓటెయ్యండి

- ప్రచారంలో సండ్ర సతీమణి మహాలక్ష్మి

సత్తుపల్లి : సత్తుపల్లి అభివృద్ధి పరుగులు తీయాలంటే బీఆర్ఎస్ తరపున సత్తుపల్లి అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేస్తున్న సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని సండ్ర సతీమణి మహాలక్ష్మి పట్టణ ప్రజలను కోరారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 19, 23 వార్డుల్లో మహాలక్ష్మి బీఆర్ఎస్ శ్రేణులను వెంట తీసుకొని ఆయా వార్డుల పరిధిలోని వీధుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ముద్రించిన కరపత్రాలను పంచారు. అందులో పొందుపర్చిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, తులసి, మున్సిపల్ చైర్మెన్ కూసంపూడి మహేశ్, మాధురి, ఆత్మ చైర్మెన్ వనమా శ్రీనివాసుదేవరావు, కౌన్సిలర్లు అమరవరపు విజయనిర్మల, మేకల భవాని, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే రఫీ, మల్లూరు అంకమరాజు, నాయకులు అమరవరపు కృష్ణారావు, మానుకోట సత్యనారాయణ, ఆయా వార్డుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టూరిస్ట్ నాయకుల మాటలు నమ్మొద్దు

- వనమా మనవరాలు అలేఖ్య

నవతెలంగాణ-పాల్వంచ

టూరిస్ట్ నాయకుల మాటలు నమ్మొద్దు, ప్రజలకు అందుబాటులో లేని నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని వనమా మనవరాలు అలేఖ్య ప్రజలకు పిలుపునిచ్చారు. పాల్వంచలోని హమాలీ కాలనీ, కొత్తగూడెం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులను, పోస్ట్ ఆఫీస్ సెంటర్, లక్ష్మీదేవిపల్లి సివిల్ సప్లై గోదాంలలో హమాలీ కార్మికులను కలిసి తాత వనమా వెంకటేశ్వరరావును కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ప్రగతితో పల్లెల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని డాక్టర్ వనమా అలేఖ్య అన్నారు. వనమాకి నియోజకవర్గమే తన ఇల్లని, ప్రజలే తన కుటుంబసభ్యులని చెప్పారు.

కొత్తగూడెం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులను, పోస్ట్ ఆఫీస్ సెంటర్, లక్ష్మీదేవిపల్లి సివిల్ సప్లై గోదాంలలో హమాలీ కార్మికులను కలిసి వనమా మనవరాళ్లు వనమా అలేఖ్య, హర్షిని, మనీషా చేసిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుండి ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ అధ్యక్షులు బత్తుల మధుచంద్, 30వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ల శ్రీనివాస్, సీనియర్ టీఆర్ఎస్ నాయకులు పోస్ట్ ఆఫీస్ వాసు, గాయత్రి, ఖాజా మొయినుద్దీన్, జవహర్, సంగెం శివ, బర్ల పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే చిల్లర మాటలు

- కొమరారం, బోడు మండలాల ఏర్పాటు బాధ్యత నాదే
- ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి కోరం



నవతెలంగాణ-ఇల్లందు

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే అధికార పార్టీ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతున్నారని, అన్నివర్గాల ప్రజల కోరిక మేరకు కొమరారం, బోడు మండలాల ఏర్పాటు చేస్తామని ఆ బాధ్యత నాదేనని ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కోరం కనకయ్య హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లందు మండలంలోని మర్రిగూడెం, పోలారం, పోచారం, కొమరారం, గ్రామ పంచాయతీల్లో గురువారం ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరం కనకయ్యకు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఆయన ప్రసంగిస్తూ ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరిస్తూ, రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కే దక్కుతుందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో పదుల సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 తదితర వైద్య సేవలు అందించిన గొప్ప పార్టీ కాంగ్రెస్ అని, అదేవిధంగా తాను ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో నియోజకవర్గానికి 1500లకు పైగా డబుల్ బెడ్ రూమ్‌లు తీసుకువచ్చానని, ఈ ఐదేళ్లలో ఇల్లందు నియోజకవర్గానికి ఎన్ని డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేశారో తెలపాలన్నారు. ఇటీవల కాలంలో ఓటమి భయంతో కొంతమంది నాయకులు చేస్తున్నటువంటి చిల్లర మాటలు, వెకిలి చేష్టలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ పార్లమెంట్ ఇన్‌చార్జి బాణోత్ సుజాత, మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్, ఎంపీటీసీలు బాణోత్ రోజా, మండల రాము, పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, ఉప సర్పంచ్ తాటి రాంబాబు, వార్డు సభ్యుడు బాణోత్ రాంబాబు, నాయకులు కిన్నెర నర్సయ్య, చెన్నూరి శ్రీను, చెన్నూరి కృష్ణ, ఉపేందర్, రాంబాబు, సువర్ణపాక సత్యనారాయణ, తాటి బిక్షం, ముక్తి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు తోడు దొంగలు

- అవినీతి రహిత పాలన సీపీఎంతోనే సాధ్యం
- పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేతివాటం చూపిస్తూ కమీషన్లకు కక్కుర్తి పడుతున్నారని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విమర్శించారు. అవినీతి రహిత పరిపాలన పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణం అశోక్ నగర్ కొత్త కాలనీలో సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు లబ్ధిదారుల వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యే కమీషన్లు తీసుకున్నారని బీఆర్ఎస్ వాళ్ళ విమర్శించడం, బీసీ బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల వద్ద బీఆర్ఎస్ వాళ్ళ కమీషన్ తీసుకున్నారని కాంగ్రెస్ వాళ్ళ విమర్శించటం చూస్తుంటే ఇద్దరు దొంగలేనని భద్రాచలం పట్టణ ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పట్టణ కార్యదర్శులకు సభ్యులు వై.వెంకట రామారావు, వి.సంతోష్ కుమార్, భద్రాచలం సొసైటీ డైరెక్టర్ చాట్ల శ్రీనివాస్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సతీష్ బాబు, ఝాన్సీ, సుశీల, జానకమ్మ, హైమావతి, రాజేంద్ర, సాంబ ప్రియా, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన పోడు పట్టాలు సీపీఐ(ఎం) పోరాటం ఫలితమే

- పూటకో పార్టీ మార్చే అభ్యర్థులను ఓడించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకయ్య





నవతెలంగాణ-అశ్వారావుపేట

అధికారమే పరమావధిగా గెలవడానికి ఓ పార్టీలో చేరి, అధికారం చలాయించడానికి మరో పార్టీలో చేరే పూటకో పార్టీ మార్చే అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించి, నిరంతరం ప్రజా సమస్యలు పై పోరాడే కమ్యూనిస్టు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా సంఘాలు బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్ రావు పిట్టల విజయాన్ని కాంక్షిస్తూ గురువారం మండలంలోని కన్నాయిగూడెం, మల్లాయిగూడెం, పండువారి గూడెం పంచాయతీల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పోడుకు పట్టాలు ఇచ్చామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ ఘనత సీపీఐ(ఎం) పోరాటం ఫలితమేనని చెప్పడం మరిచిపోతున్నారని ఎద్దేవా చేసారు. అశ్వారావుపేట నుండి ఆదిలాబాద్ వరకు వామపక్షాలు ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్బంధం ఫలితంగా నే సీఎం కేసీఆర్ పట్టాలు ఇచ్చారని గుర్తు చేసారు. ఈ రెండు పంచాయతీల్లో అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, లిక్కి బాలరాజు, అభ్యర్థి పిట్టల అర్జున్, మండల కార్యదర్శి చిరంజీవి, మండల కమిటీ సభ్యులు మడకం గోవిందు, ప్రసాద్, మడిపల్లి వెంకటేశ్వరరావు, కోర్సం పెంటా రావు, బాబూరావు పాల్గొన్నారు.

అభివృద్ధికి మరో అవకాశం ఇవ్వండి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా

నవతెలంగాణ-దమ్మపేట



అభివృద్ధికి మరో అవకాశం ఇవ్వాలని అశ్వారావుపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. గురువారం దమ్మపేట మండలంలోని ఆర్లపెంట, కొత్తూరు, పార్కలగండి, పాకలగూడెం, చిల్లగుంపు, బాలరాజుగూడెం, పట్వారిగూడెం, సుధాపల్లి, చెన్నువారిగూడెం తదితర గ్రామాలలో మెచ్చా విస్తృతంగా పర్యటించారు. పట్వారిగూడెం కార్నర్ మీటింగ్‌లో మెచ్చా మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గం ఏర్పడిన అనంతరం తాను చేసిన అభివృద్ధి తప్ప మరి ఏ ఇతర నాయకులు అభివృద్ధి చేయలేదని నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూసానని అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజన, గిరిజనేతరులు ఐకమత్యంగా ఉండే విధంగా ఎప్పుడూ తాను కట్టుబడి ఉంటానని తాను ఎన్నడూ వివాదాల జోలికి వెళ్లలేదని మెచ్చా పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు దృష్టిలో ఉంచుకొని తనను మరొక్కసారి శాసనసభ్యుడుగా ఎన్నుకొని అసెంబ్లీకి పంపించాలని ప్రజలను కోరారు. అశ్వారావుపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులతో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ద్విచక్రవాహనాలు, కార్లుతో ర్యాలీ నిర్వహించారు.



ముస్లిం మైనార్టీల సంక్షేమానికి సీఎం కృషి

నవతెలంగాణ-మణుగూరు

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి సీఎం కృషి చేశాడని విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. సామాన్యుడి కోసం కేసీఆర్ సంకల్పం బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ముస్లిం మైనార్టీ నాయకుల పెద్దలతో కలిసి గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ పెద్దపీట వేస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ముస్లింల అభివృద్ధికి కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పేద ముస్లింలకు కార్పొరేట్ విద్యలు అందించినందుకు రాష్ట్రంలో వారికి ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మైనార్టీ ఆడబిడ్డల పెండ్లిలకు షాదీ ముబారక్ పథకం కింద లక్ష 116లు ప్రభుత్వం అందిస్తున్నది అన్నారు.

ఓట్లు వేసి గెలిపించండి.. నోటు ఇచ్చి ఆదరించండి

- పుల్లయ్య గెలుపు కోరుతూ జోలె పట్టి ఓట్లు అభ్యర్థించిన పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారం పుల్లయ్యకు ఓటు వేసి గెలిపించండి, నోటు ఇచ్చి ఆదరించండి అంటూ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురువారం దుమ్ముగూడెం గ్రామంలో జరిగిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఓ రాజకీయ పార్టీ 100 మందికి ఒక బ్రోకర్‌ని పెట్టి డబ్బులు పంచుతామంటూ ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆత్మాభిమానాన్ని డబ్బుతో కొనే సాంప్రదాయం సీపీఐ(ఎం)కి లేదన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా క్షేత్రంలో ఉంటున్న సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కారం పుల్లయ్య ఎన్నికల ఖర్చు కోసం ప్రజలను జోలె పట్టి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం శాఖా కార్యదర్శి త్రినాధులు, ఎంపీటీసీ సభ్యురాలు కొర్సా చిలకమ్మ, సొసైటీ డైరెక్టర్ యలమంచి శ్రీనివాసరావు (శ్రీనుబాబు), మాజీ సర్పంచ్ మర్మం సమ్మక్క, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, బైరెడ్డి సతీష్, ఎస్కె హుస్సేన్ అహమద్, కర్రి రవీందర్, కరుకు నర్సింహారావు, మల్లూరు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

8

భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం నవంబర్ 17-2023 www.navatelangana.com

కార్మికులకు ఎర్రజెండా శ్రీరామరక్ష

- కారం పుల్లయ్య గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-చర్ల



కార్మికులకు ఎర్రజెండా శ్రీరామరక్ష అని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, శ్రీ గణేష్ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ సీఐటీయూ మండల అధ్యక్షులు పామర్రు బాలాజీ, కార్యదర్శి సంపత్ పేర్కొన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపు కోసం శ్రీ గణేష్ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ ఆటోలుకి స్టిక్కర్లు వేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బి.మధు బాలాజీ మాట్లాడారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు సాధన కోసం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీయాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మోటార్ వెహికల్ చట్టానికి చేసిన సవరణలను బీఆర్ఎస్ ప్రభుత్వం బలపరిచిందని, పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచుతుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీకి మద్దతు ఇచ్చిందని, అటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే నియోజకవర్గంలోని కార్మికుల సమస్యలు, ప్రజా సమస్యలు ఏనాడు పట్టించుకోలేదని పేర్కొన్నారు. దళిత బంధు, బీసీ బందు వంటి సంక్షేమ పథకాలు అమ్ముకొని అవినీతిపరుడుగా మారిన అసమర్థ కాంగ్రెస్ ఎమ్మెల్యేని ఓడించాలని విజ్ఞప్తి చేశారు. పదవుల కోసం వలస వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థికి ఈ నియోజకవర్గంలో కనీస అవగాహన కూడా లేదని ప్రజల సమస్యలు ఏంటో తెలుసుకోకపోతే వాటిని ఎలా పరిష్కారం చేస్తారు అని ప్రశ్నించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ కార్మికులు సాధారణ ప్రజల సమస్యల పైన పోరాడుతున్నది సీపీఐ(ఎం) పార్టీ ఒక్కటేనని, కాబట్టి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి కారం పుల్లయ్యని గెలిపించాలని కోరారు. చర్ల మండలంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు రావాలన్నా రహదారులు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడాలన్న సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి గెలవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలు మారుతూ గంటకొక కండువాలు మార్చే నాయకులకు ప్రజా సమస్యలు గుర్తుకు రావని పేర్కొన్నారు. పార్టీలు మారే నాయకులను, అమ్ముడు పోయే అభ్యర్థులను పదవుల కోసం వలస వచ్చిన అసమర్థులను ఓడించాలని సమర్థవంతంగా నీతివంతమైన పాలన ప్రభుత్వాన్ని నిలదీయగలిగే దమ్ము ఎర్ర జెండాకు మాత్రమే ఉన్నాయని కాబట్టి సుత్తి కొడాలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి పుల్లయ్యను గెలిపించాలని కోరారు.



మాలోతు రాందాస్ నాయక్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-జూలూరుపాడు

మండల పరిధిలోని చింతల తండా గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఈ సందర్భాంగా ఆయా గ్రామాల ప్రజలు మాలోతు రాందాస్ నాయక్‌కు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, కొమ్మినేని పాండురంగారావు, ఆ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు వడ్డే వెంకటనారాయణ, ఆ పార్టీ శ్రేణులు, సీపీఐ పార్టీ వైరా నియోజకవర్గ కన్వీనర్ యర్రా బాబు, పార్టీ జిల్లా నాయకులు చంద్ర నరేంద్ర కుమార్, మండల కార్యదర్శి గుండెపిన్నివెంకటేశ్వర్లు, నాగుల్ మీరా పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మూడ్ గణేష్ చౌహాన్

నవతెలంగాణ-టేకులపల్లి



ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా టేకులపల్లి మండలానికి చెందిన మూడ్ గణేష్ చౌహాన్‌ను నియమిస్తూ ఇల్లందు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ నియామక పత్రాన్ని భూక్య వెంకటేష్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జి రమేష్ బాబు చేతుల మీదుగా గురువారం అందజేసినట్లు తెలిపారు. టేకులపల్లిలో గణేష్ చౌహాన్ మాట్లాడారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నిస్వార్థంగా పనిచేసి ఇల్లందు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తానని, ప్రతి మండలంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలను నియమిస్తానన్నారు. తనకు సహకరించిన జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్యా ఈశ్వర్ నాయక్, కోరం సురేందర్, మూడ్ పవన్ నాయక్, టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా దేవ నాయక్, ఇల్లందు టౌన్ అధ్యక్షులు సమిత్ కోటి, సర్ధార్, రవి, మూడ్ సంజయ్, మంగీలాల్, సరిత నియోజకవర్గంలో ఐదు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులకు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

ఎన్నికల ఖర్చులకు కూలీల విరాళం

నవతెలంగాణ-ఇల్లందు



గుట్టు చప్పుడు కాకుండా నోటు తీసుకుని ఓటు వేసే ఈ రోజుల్లో వ్యవసాయ కూలీలు ఓటు వేస్తామని ఒక రోజు కూలీని ఎన్నికల ఖర్చులకు విరాళంగా ఇస్తామని ప్రకటించారు. మండలంలోని దేవులపల్లి యాకయ్య నగర్‌లో గురువారం ఎన్నికల జనరల్ బాడీ సమావేశం బాదావత్ సంతోష అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ...1989 తర్వాత సీపీఐ(ఎం) ఇల్లందులో పోటీ చేస్తున్నదని గిరిజన సంఘం నేత దుగ్గి కృష్ణ అభ్యర్థిగా పోటీ చేశరని, ఆయన గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసే గెలిపించాలని కోరారు. ఈ జనరల్ బాడీలో ఓటుతో పాటు నోటు ఇస్తామని పేద వ్యవసాయ కూలీలు స్వచ్ఛందంగా తమ ఒక రోజు కూలీని ఎన్నికల ఖర్చులకు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు, రాజు, కోటమ్మ, హుస్సేన్, విజయ, కౌసల్య వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

గుంటను పూడ్చి...ప్రమాదాలు నివారించాలి

మణుగూరు గుంటను పూడ్చి ప్రమాదాల నివారించాలని గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను కోరారు. గురువారం పగిడేరు పంచాయతీ రైతులు సెక్రటరీని మర్యాదపూర్వకంగా కలిసి వర్షాకాలంలో అధికంగా వానలు పడడంతో వరదలు వచ్చి పోషంపెల్లి వాగు బిర్జి దగ్గర పెద్ద గుంట వెర్పడిందన్నారు. దీనివలన వాహనాలకు, రైతులకు చాలా ఇబ్బందిగా మారిందని, వరికోతలు దగ్గర పడడంతో రైతులకు ధాన్యం తెచ్చుకొనుటలో ఇబ్బందిగా మారిందని, వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రంలో పెద్దలు గువ్వా రాంబాబు, పప్పులప్రసాద్, గంగారాజు, దయాకర్, బుచ్చిరాములు, వజ్జ ఆనంద్, సారయ్య, నాగేశ్వరావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీ విజిల్ యాప్ ఫిర్యాదులను ప్రతిష్టంగా అమలు చేయాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

నవతెలంగాణ-పాల్వంచ

సీ విజిల్ యాప్ ఫిర్యాదులను ఎన్నికల ఉల్లంఘన మరింత ప్రతిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయపు మినీ సమావేశపు హాల్లో 80 ఏండ్లు పైబడిన వయోవృద్ధులు, వికలాంగులకు ఇంటి నుండి ఓటు హక్కు వినియోగం హెూటల్ స్లిప్పులు పంపిణీ సివిజన్ యాప్ డౌన్లోడ్ పోస్టల్ బ్యాలెట్ తదితరు అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రియాంక అలా సమావేశం నిర్వహించారు. తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు. మంచానికి పరిమితమైన వ్యక్తులకు ఫారం 12 డీ ద్వారా ఇంటి నుండి ఓటు హక్కు వినియోగానికి అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఎన్నికల్లో విధులు నిర్వహించి సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫెసిలిటీ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని చెప్పారు. మద్యం పంపిణీ చేసే అవకాశం ఉన్నందున నియంత్రణకు చర్యలు చేపట్టాలని రాజకీయ పార్టీల ప్రతినిధుల చేసిన సూచనల ప్రకారం మరింత కట్టుదిట్టమైన ప్రతిష్ట పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. బూత్‌స్థాయి అధికారులు పంపిణీ చేసిన ఓటర్లు స్లిప్‌లతో ఎన్నికల సంఘం సూచించిన 15 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని చెప్పారు. ఓటర్లు ఓటర్ స్లిప్పులు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని చెప్పారు. ఓటు హక్కు వినియోగానికి పోలింగ్ కేంద్రానికి వచ్చి సందర్భంగా పోలింగ్ కేంద్రం క్రమసంఖ్య పరిశీలన సులభం అవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో పోస్టల్ బ్యాలెట్ మోడల్ అధికారులు హలీం, కుసుమకుమారి, రాజకీయ పార్టీలు బీఎస్పీ నుంచి ఆనందరావు, బిజెపి నుండి లక్ష్మణ్ అగర్వాల్, సిపిఐ నుండి సరిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మిక ఓట్లు పాయంకే

నవతెలంగాణ-మణుగూరు



మణుగూరు సింగరేణి ఏరియాలో కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికుల ఓట్లు పాయం వెంకటేశ్వర్ల కే వేసి, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్‌టీయూసీ ఏరియా సీనియర్ నాయకులు బూర్గుల వెంకటరత్నం అన్నారు. గురువారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. పినపాక నియోజక వర్గ కాంగ్రెస్ (ఐ) పార్టీ అభ్యర్థిగా పాయం వెంకటేశ్వరరావు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్(ఐ) పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపిస్తామని తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని 7 మండలాలు గ్రామపంచాయతీలు పాయంకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో తిరిగి సోనియమ్మ ప్రకటించిన 6 పథకాల గురించి ప్రజల్లో వివరించి హస్తం గుర్తు పై ఓటేసి పాయం గెలిపించాలని కోరారు.

కోకిరాల జాన్వికను అభినందించిన సీఈ

నవతెలంగాణ-మణుగూరు



ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్న ఎక్స్‌లెంట్ బొంబే కాలనీ పాఠశాల యూకేజీ విద్యార్థి కోకిరాల జాన్వికను భద్రాద్రి పవర్ ప్లాంట్ సీఈ బిచ్చన్న అభినందించారు. బుధవారం బీటీపీఎస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, అకౌంటెంట్ విభాగం ఆధ్వర్యంలో జాన్వికకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిచ్చన్న మాట్లాడుతూ జాన్విక మూలకాల పట్టికలో 118 ఎలిమెంట్స్‌ను రాయడం, చదవడం అద్భుతం అన్నారు. సైన్సులో మరిన్ని రికార్డులు సాధించాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ విభాగం ఎస్సీ పార్వతి, ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-బూర్గంపాడు

అటవీ ప్రాంతం నుంచి గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్లును టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. బూర్గంపాడు మండల పరిదిలోని కృష్ణసాగర్ బీట్ ఫరిదిలో గల దేవయ్యగుంపు సమీపంలో ఉన్న అటవీ ప్రాంతం నుంచి బుధవారం రాత్రి సమయంలో ట్రాక్టర్లు ద్వారా గ్రావెల్ తరలిస్తున్నారనే సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఎస్ఆర్ ప్రసాద్ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గ్రావెల్ తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు, ఒక ఎక్సకవేటర్ను స్వాధీనం చేసుకొని భద్రాచలం పారెస్ట్ ఆఫీస్‌కు తరలించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఆశ్వాపురం ఎస్ఆర్వో రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ రోడ్ షోను జయప్రదం చేయాలి

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం

నవతెలంగాణ-బూర్గంపాడు

ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ శుక్రవారం మణుగూరులో చేపట్టనున్న రోడ్ షో, కార్నర్ మీటింగ్‌ను జయప్రదం చేయాలని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గురువారం మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాయం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు హెలికాప్టర్ ద్వారా మణుగూరు చేరుకుంటారని అక్కడ నుంచి రోడ్ షోతో పాటు, కార్నర్ మీటింగ్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. నాయకులు అధిక సంఖ్యలో హజరై రాహుల్ గాంధీకి బ్రహ్మరథం పట్టాలని ఆయన కోరారు. అనంతరం మాజీ ఎంపీటీసీ బీమ్లాతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా పాయం వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తూళ్లూరి బ్రహ్మయ్య, సీపీఐ రాష్ట్ర నాయకులు బి.ఆయోధ్య, మిత్రపక్షాల నాయకులు బట్టా విజయగాంధీ, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మువ్వా వెంకటేశ్వరరావు, కన్నెదారి రమేష్, మహ్మదాఖాన్, పోతిరెడ్డి వెంకటేశ్వ రెడ్డి, తాళ్ళూరి చక్రవర్తి, బర్ల నాగమణి, గోనె రేణుక, వారాల వేణు, కైపు లక్ష్మీనారయణరెడ్డి, భూక్యా సేవా లాల్, బాణోత్ నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.



అశ్వాపురం : మణుగూరు పట్టణంలో నేడు జరుగు ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ రోడ్ షోకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు, నాయుకులు, మద్దతు దారులు అన్నీ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు చేసిన సోనియా గాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో, ఎంపీపీ ముత్తినేని సుజాత, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, చంద్రకళ, పోడియం అనిల్ కుమార్, బట్టా సత్యనారాయణ, బొబ్బాల నాగేశ్వరరావు, ఎస్కే గాలిబ్, వలబోజు మురళి, సదర్ లాల్, మట్టా వీర భద్రా రెడ్డి పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..అసెంబ్లీలో కొట్లాడుతా

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి అర్జున్‌రావు

నవతెలంగాణ-అశ్వారావుపేట

సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే కార్మిక సంఘాలు బలపరిచిన అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించండి, మీ సమస్యలు పరిష్కారం కోసం అసెంబ్లీలో కొట్లాడుతా అని సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్ రావు తెలిపారు. గురువారం ఆయన అంగన్వాడీ కార్యకర్తలను ఓట్లు అభ్యర్థించారు. ఆయన వెంట ముళ్ళ గిరి గంగరాజు, మడిపల్లి వెంకటేశ్వరరావులు ఉన్నారు.

అర్జున్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

దమ్మపేట : మండలంలోని పూసుకుంట గ్రామంలో



సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పిట్టల అర్జున్ రావు విజయం కోసం సీపీఐ(ఎం) నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డాలక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి శ్రీనివాసరావు, ములకలపల్లి మండల కార్యదర్శి రాంబాబు, మండల కమిటీ సభ్యులు వర్సాశ్రీరాములు, దినేష్ తదితరులు ప్రచారం చేపట్టారు.

అర్జునుని గెలిపించుకుందాం

చంద్రుగొండ : కార్మికుల పక్షాన పోరాడే అర్జునుని గెలిపించుకోవాలని సీఐటీయూ మండల కార్యదర్శి రామ అడుగు వెంకటాచారి కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవకాశవాద రాజకీయాలను ఓడించండి పోరాడే నాయకులను గెలిపించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటేశ్వర్లు, రుక్మిణి, రమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రూపులలో ట్రోల్స్ చేస్తే కేసులు పెడతాం

- విలేకర్ల సమావేశంలో టీడీపీ నాయకులు

నవతెలంగాణ-దమ్మపేట



బీఆర్ఎస్ ప్రభుత్వానికి టీడీపీ పార్టీ మద్దతిస్తున్నట్లు వాట్సప్ గ్రూపులలో ట్రోల్ చేస్తున్నారని, అలా చేసే వారిమీద పోలీస్ కేసులు పెడతామని టీడీపీ మండల నాయకులు హెచ్చరించారు. గురువారం నాయుడు చెన్నారావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి టీడీపీ మద్దతిస్తున్నట్టు వాట్సప్ గ్రూపుల్లో వచ్చినటువంటి మెసేజ్‌లు చంద్రబాబు నాయుడు పేరు మీద ఉన్నటువంటి ఫేక్ లెటర్ ఒకటి వాట్సాప్ గ్రూపుల్లో హల్చల్ చేస్తూ ఉందని దీనికి ప్రధాన కారకులైన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఈ దొంగ లెటర్‌ని ట్రోల్ చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ జనంతో గెలవడం చేతకాక దొంగ లెటర్లు సృష్టించి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులను అయోమయాన్ని గురిచేస్తున్నారన్నారు. కావున దొంగ లెటర్ ఫార్వర్డ్ చేసినటువంటి వ్యక్తులపై పోలీసు కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి వలీ పాషా, పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, మండల ప్రధాన కార్యదర్శి చందా సుబ్బారావు, సొసైటీ డైరెక్టర్ నందమూరి నాగు పాల్గొన్నారు.

మూడవసారి హ్యాట్రిక్ సీఎంగా రికార్డు సృష్టించాలి

- గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు దిండిగాల, టీబీజీకేఎస్ నేత రంగనాథ్
- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఇల్లందు



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముచ్చటగా మూడోసారి జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా రికార్డు సృష్టించే విధంగా గెలిపించాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథలు ఓటర్లను కోరారు. పట్టణం మూడో వార్డులో 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ పార్టీ గడప గడప ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తదితరులు పాల్గొనగా దిండిగల రాజేందర్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తూ, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలనే దృఢ సంకల్పంతో ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్ గారికే దక్కిందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలు ఇల్లందు ప్రాంతంలో లక్ష25 వేల మంది కుటుంబాలకు లబ్ధి పొందారన్నారు. రేపు జరగబోవు ఎన్నికల్లో హరిప్రియను కారు గుర్తుపై ఓటు వేసి రెండవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే, రాష్ట్రంలో మూడవసారి (హ్యాట్రిక్) ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.



కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-పాల్వంచ

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాకప్పి ఎడవల్లి కృష్ణ ఆహ్వానించారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడబోతుందని, నియోజకవర్గంలో వనమా వెంకటేశ్వరావు గెలుపుకు కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారు కాపా శ్రీనివాసరావు, చాంద్ పాషా, సూర్య కిరణ్, చల్ల శివ, బట్టు వీరు నాయక్, గుండా శ్రీనివాసరావు, గంటి నాగేశ్వరావు, శెట్టిపల్లి వెంకట్, వెంకన్న, మద్దినేని కృష్ణరావు, యమ్మన భాను తేజ చేరారు.

పోలింగ్ స్టేషన్లో సౌకర్యాలు, ఏర్పాట్లను పరిశీలించిన ఎండీఓ

నవతెలంగాణ-ఇల్లందు

మండలంలోని చల్ల సముద్రం, ధనియాలపాడు, ఒడ్డుగూడెం, రేపల్లెవాడ గ్రామ పంచాయతీల పరిధిలోగల పోలింగ్ స్టేషన్స్, హరితహారం నర్సరీలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలరాజు గురువారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ స్టేషన్స్ యందు టాయిలెట్స్, విద్యుత్ సౌకర్యం, మంచినీటి వసతి, మూడు చక్రాల సైకిల్ నిమిత్తం ర్యాంపు, పోలింగ్ స్టేషన్ల పరిసరాల పరిశుభ్రత మొదలైన సౌకర్యాలన్నీ సక్రమంగా ఉన్నాయా లేవాని పరిశీలించారు. గ్రామ పంచాయతీలలో గల హరితహారం నర్సరీలలో మొక్కల పెంపకం నిమిత్తం కావలసిన ఎర్రమట్టి, ఎరువులతో పాటుగా తగుమొత్తంలో కావలసిన విత్తనాలు, నీటి వసతి వంటివి త్వరితగతిన సమకూర్చుకోవడంతో పాటుగా నర్సరీ పరిసర ప్రాంతాలలో పశువులు వంటివి రాకుండా కంచె ఏర్పాటు చేసుకోవాలని ఆయా పంచాయతీ కార్యదర్శులకు తగు సలహాలు, సూచనలు చేశారు.

కొండాపురం భూగర్భ గని నందు పెయిడ్ హాలిడేలో అక్రమాలు

నవతెలంగాణ-మణుగూరు

సింగరేణి ఏరియా కొండాపురం భూగర్భ గని నందు పెయిడ్ హాలిడే (పి.హెచ్.డి)ల కేటాయింపు పారదర్శకంగా ఉండడం లేదని జనరల్ షిఫ్ట్ అండర్ మేనేజర్ కనుసన్నల్లో విందులు వినోదాలకు మక్కువ చూపించే వారికి నచ్చిన, మెచ్చిన వారికి మాత్రమే అయన పిహెచ్‌డిల కేటాయింపు చేస్తున్నాడని గని కార్మికుల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడారు. సంస్థ అధికారిక సెలవు దినం అత్యవసర విభాగాల కింద విదులు నిర్వహించే కార్మికుడికి సంస్థ ఆ ఒక్కరోజు విధులు నిర్వహించినందుకు గాను మూడు మస్టర్ల వేతనం అందిస్తుంది. కార్మికులకు అందించే పేడే, పిహెచ్‌డిల కేటాయింపు నిజాయితీగా, నిబద్ధతగా ఉండడం లేదని కార్మికులు పలు కార్మిక సంఘాల నాయకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆ కార్మిక సంఘాల నాయకులు కూడా గని మేనేజర్‌తో సంప్రదించి జరుగుతున్న అన్యాయాన్ని వివరించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏరియా జనరల్ మేనేజర్‌గా రామ చందర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత గనికి పిహెచ్‌డిల సంఖ్య గతంలో ఉన్న దాని కంటే అదనంగా పెంచినట్లు, గని కార్మికులు కూడ సంతోషం వ్యక్తం చేశారు.

జీఎం అందించిన ఆ ఫలాలు సమాన ప్రాతిపదికన కార్మికులకు పంచవలసిన అధికారి కంచే చేను మేస్తే తరహాలో అమ్యామ్యాలకు ఆశపడి ఆయనకు నచ్చిన వ్యక్తులకు ఒక్కరికే మూడు, రెండు పిహెచ్‌డిలు కల్పించడం అన్ని అర్హతలు ఉండి ఎలాంటి తాయిలాలు ఇవ్వని కార్మికులకు ఒక్క పిహెచ్‌డి కూడా కల్పించక పోవడం పై కార్మికులు కన్నెర్ర చేస్తున్నారు. సదరు అధికారి లీలలు గని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు కంటి తుడుపు చర్య కింద ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇకనైనా పై స్థాయి అధికారులు దృష్టి సారించి విందు, వినోదాలకు పేడేలు, పిహెచ్‌డిలు కాకుండా పని చేసే అందరికీ సమాన ప్రతిపాదిక అవకాశం కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గని కార్మికులు కోరుతున్నారు.

రేగా గెలుపునకు ప్రజలు సహకరించాలి

- విలేకరుల సమావేశంలో ఎన్నికల ఇన్‌చార్జి కోనేరు

నవతెలంగాణ-అశ్వాపురం



పినపాక నియోజకవర్గంలోని ప్రజలందరూ రేగా కాంతారావు గెలుపునకు సహకరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి కోనేరు సత్యనారాయణ (చిన్ని) ప్రజలను కోరారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేగా సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడని అభివృద్ధి ఫలాలను ఆయనతో పోరాడి తీసుకువచ్చే సత్తా ఉందన్నారు. అటువంటి నాయకుడిని గెలిపించుకోవడం ద్వారా నియోజకవర్గం అభివృద్ధి పదంలో మరింత దూసుకుపోతుందన్నారు. లక్ష్మీపురంలో జరిగిన సీఎం ఆశీర్వాద సభ విజయవంతమైందని దీంతో ఆయన నాయకులను కార్యకర్తల పై అభినందనలు వెల్లువ కురిపించారన్నారు. జన సంద్రాన్ని చూసిన సీఎం పినపాకలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారని ఆయన తెలిపారు. ప్రజలందరూ కారు గుర్తుపై ఓటు వేసి రేగాను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కందుల కృష్ణార్జునరావు, సూది రెడ్డి గోపాలకృష్ణారెడ్డి, గద్దల రామకృష్ణ, ఎం.వెంకటేశ్వర్లు, చుంచు రామ్మూర్తి, సత్యనారాయణ పాల్గొన్నారు.

మణుగూరులో ఎస్పీ పర్యటన

నవతెలంగాణ-మణుగూరు



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ రోడ్ షో సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌ను ఎస్పీ వినీత్ జి, డీఎస్పీ రాఘవేంద్రరావు, సీఐ రమాకాంత్, కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. అనంతరం రాహుల్ గాంధీ రాక సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో రూప్ టాప్ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను ఎస్సై శ్రీనివాస్ పరిశీలించారు.



అభివృద్ధిలో తెలంగాణ అద్భుతం

- ఎన్నికల ఇంచార్జి వెంకట రమణ

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఇరుగు, పొరుగు రాష్ట్రాలతో పోల్చితే మన తెలంగాణ అభివృద్ధి అద్భుతంగా ఉందని, అవసరమైన సరిహద్దు ప్రాంతాల ప్రజలు ఈ విషయాన్ని తెలియజేస్తున్నారని బీఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఉప్పల వెంకట రమణ అన్నారు. ఓట్లు కోసం మభ్య పెట్టాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం చేసింది చెపుతున్నామని అన్నారు. స్థానిక పార్టీ ఎన్నికల కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చాలా బాగున్నాయని ఆంధ్ర పాలకులు అంగీకరిస్తూ తలలు దించుకుంటున్నారని చెప్పారు. ప్రగతిలో తెలంగాణ ఉన్నత స్థితిలో ఉంటే పక్క రాష్ట్రం అట్టడుగున ఉందని వివరించారు. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీంను గిరిజనులు సీఎం కేసీఆర్ చూసుకుంటున్నారని, ఆయన నినాదం మేరకు గిరిజనులకు కావాల్సిన పోడు పట్టాలు, కొత్త గ్రామ పంచాయతీల ద్వారా స్వయం పాలన, అస్తిత్వం పెంపుతో పాటు తగిన గౌరవం అందించటంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమాన్ని అందించినట్లు ఉదాహరించారు. తెలంగాణను పామాయిల్ హబ్‌గా అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, సమైక్య రాష్ట్రంలో కేవలం 2,500 ఎకరాలు ఉన్న ఆయిల్ ఫాం తోటలు ప్రస్తుతం 25 వేల ఎకరాలకు పెరిగిందని, సాగు పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని చూపటమే ఇందుకు కారణమని అన్నారు. 30వ తేదీన జరిగే ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావును కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, ఎంపీపీ అల్లిపల్లి శ్రీరామ్మూర్తి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సరిగ్గా ప్రసాద్, సర్పంచ్ సంఘం అధ్యక్షులు సారం రాజశేఖర్, నాయకులు కోటగిరి సీతారామస్వామి, జీవీ రమణారావు, జుజ్జూరి వెంకన్నబాబు, సత్యవరపు సంపూర్ణ, రాజమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
10
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | నవంబర్ 17- 2023 www.navatelangana.com

పార్టీల చరిత్రను చూసి ఓటు వేయండి

- నిస్వార్థ ప్రజా సేవకుడు కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించండి
- మాజీ ఎంపీ మీడియం బాబురావు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం ఎన్నికలలో ఓటు వేసేటప్పుడు రాజకీయ పార్టీల చరిత్రను చూసి ఓటు వేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు కోరారు. భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపును కాంక్షిస్తూ నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కరోనా కష్టకాలంలో భద్రాచలంలో ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి సుమారు 300 మంది కరోనా రోగులను వైద్యాన్ని అందించిన చరిత్ర సీపీఐ(ఎం)కు ఉందని అదే కరోనా సమయంలో ప్రజల గురించి ఏమాత్రం పట్టించుకోని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఎన్నికలలో బుద్ధి చెప్పాలని కోరారు. వరదల సమయంలో బాధితుల పక్షాన పోరాడిన సీపీఐ(ఎం)ను ఆదరించి భద్రాచలం వరద ముంపునకు కారణం అయిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పోదాం వీరయ్య గాని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ మాలోత్ కవిత కానీ ఏమాత్రం అభివృద్ధి చేయటం లేదని విమర్శించారు. గతంలో సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధుల నిజాయితీ చరిత్రను నేటితరం యువకులు తెలుసుకొని డబ్బు, మందు పంచి గెలవాలని చూస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు యువత బుద్ధి చెప్పాలని కోరారు. భద్రాచలం నియోజవర్గంలో పార్టీకి రోజురోజుకీ ఆదరణ అంతకంతకు పెరుగుతుందని పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలు సీపీఐ(ఎం)కే తమ ఓటు వేస్తామని మద్దతు తెలుపుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు మర్లపాటి రేణుక, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, నాదెండ్ల లీలావతి, జోన్ కన్వీనర్ బెల్లంకొండ కుసుమ, సీనియర్ నాయకులు బిబిజి తిలక్, శాఖా కార్యదర్శులు వేణు, సక్కుబాయి, కాకా రమణా, తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి లక్ష్మీనగరం ఎంపీటీసీ

- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

నవతెలంగాణ-దుమ్ముగూడెం



2019లో జరిగిన ఎన్నికల్లో సీపీఐ(ఎం) నుండి ఎంపిటిసిగా గెలుపొందిన మద్ది వనజ కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. 2021లో జరిగిన తెలంగాణ శాసనమండలి స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ తరువాత మారిన రాజకీయ ముఖచిత్రంలో భాగంగా ప్రస్తుత భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఈ ఏడాది జులై 2న ఖమ్మంలో జరిగిన తెలంగాణ జనగర్జన సభలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పు కోవడంతో కొంత కాలం పాటు ఆయనతోనే కొనసాగారు. తెల్లం వెంకట్రావు తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్ దక్కించుకున్నారు. అప్పటి నుండి బీఆర్ఎస్ పార్టీకి కొంత దూరంగా ఉంటున్న మద్ది వనజ గురువారం ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు చింతిర్యాల రవికుమార్, నాయకులు మద్ది రాము, బత్తుల శోభన్‌బాబు, కుంజా శ్రీనివాసరావు, కొర్సా మారయ్య, శీరపు అప్పలరెడ్డి, జిలకర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుర్రం సురేష్ బాబు ఎన్నిక

నవతెలంగాణ-చండ్రుగొండ



చండ్రుగొండ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుర్రం సురేష్ బాబు ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సంఘం ఎన్నికలు జిల్లా అధ్యక్షులు కీసరి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముందుగా ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకోవాలని జిల్లా కమిటీ బాధ్యులు సూచించారు. ఇదే క్రమంలో మండల ఫోటోగ్రాఫర్స్ ఒక వర్గంగా విడిపోయి ఎన్నికల నిర్వహించాలని పట్టుబట్టడంతో జిల్లా కమిటీ బాధ్యతలు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుర్రం సురేష్ బాబు ఎన్నికయ్యారు. ఆయనతో పాటు ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ హన్మా కోశాధికారి బండ్ల నాగరాజు, మరికొంతమంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మారుతీ ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వినిచర్ల రామకష్ణ రావు, జిల్లా కోశాధికారి బల్లెం అనిల్, జిల్లా కన్వీనర్ పి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు సవడం వెంకటేశ్వర్లు, మండల ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

కారం పుల్లయ్యను గెలిపించండి

- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో పని చేసే సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్ది కారం పుల్లయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సీతారాంపురం, దంతెనం, రేగుబల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ వాల్ పోస్టర్లు అతికిస్తూ కరపత్రాలను అందజేశారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..ఇక్కడ ఎమ్మెల్యేగా గతంలో గెలిచిన పొదెం వీరయ్య ఆయన పదవీ కాలంలో ఏ ఒక్క గ్రామాన్ని కూడా సందర్శించలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్దులు వీరయ్య, తెల్లం వెంకట్రావులు కోట్ల రూపాయలు పట్టుకుని గ్రామాల్లోకి వస్తున్నారని వారు ఇచ్చే డబ్బులు తీసుకుని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై మీ అమూల్యమైన ఓట్లు వేసి కారం పుల్లయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్దించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు మోత్కూరి పున్నారావు, చంద్రశేఖర్, కిరణ్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గ ఉద్యమ నేత పిట్టల అర్జున్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-ములకలపల్లి



కార్మిక వర్గ ఉద్యమ పోరాటాలు ఉధృతంగా నిర్వహించిన ఉద్యమ నేత సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కామ్రేడ్ పిట్టల అర్జునరావుని గెలిపించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎంవి అప్పారావు కోరారు. గురువారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మిక వర్గ మ్యానిఫెస్టోను విస్మరించిన పార్టీలను ఓడించాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించుకోవాలి అంటే ప్రశ్నించే గొంతును అసెంబ్లీకి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దుబ్బా ధనలక్ష్మి, మండల కన్వీనర్ నిమ్మల మధు, మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ మండల కార్యదర్శి బుగ్గ వెంకట నరసమ్మ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఓరుగంటి శ్రీను, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి వర్క రుక్మాధవ్ రావు తదితరులు పాల్గొన్నారు.

పొరపాట్లకు తావు లేకుండా అభ్యర్థులకు గుర్తులు కేటాయించాలి

పాల్వంచ : నామినేషన్ల ఉప సంహరణ తదుపరి పోటీ చేయు అభ్యర్థుల తుది జాబితా ప్రకటించినందున అభ్యర్థులకు గుర్తులు కేటాయింపులో ఎన్నికల సంఘం నియమావళిని తు.చ. తప్పక పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఐడిఓసి మినీ సమావేశపు హాలు నుండి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అభ్యర్థులకు గుర్తులు కేటాయించాలని చెప్పారు. విధులు నిర్వహించు సిబ్బంది ఓటు హక్కు వినియోగానికి వచ్చిన దరఖాస్తులు రిజిస్టర్‌లో నమోదులు చేయాలని చెప్పారు.

కాంగ్రెస్‌లోకి డీసీసీబీ వైస్ చైర్మన్..?

- ఆయన బాటలో మరి కొంతమంది నాయకులు

నవతెలంగాణ-పాల్వంచ

కొత్తగూడెం అధికార పార్టీ అభ్యర్థి మేనల్లుడు జిల్లా సహకార బ్యాంకు వైస్ చైర్మన్ కొత్వాల కాంగ్రెస్‌లో చేరుకున్నట్లు నియోజకవర్గంలో విస్తృత ప్రచారం సాగుతోంది. గత మూడు రోజులుగా ఆయన ఎవరికి అందుబాటులో లేకుండా కనీసం ఫోన్ సమాచారం లేకుండా ఉండడంతో ఆయన పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారాన్ని ధృవీకరిస్తోంది. కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార సారథి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఆయన టచ్ లో ఉన్నట్లు సమాచారం. పార్టీ మారితే ఆయన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని కట్టబెట్టే యోజనలో ఉన్నట్లు తెలుస్తోంది. శుక్రవారం పినపాక నియోజకవర్గంలోని మణుగూరులో రాహుల్ గాంధీ రోడ్ షో ఉన్న నేపథ్యంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ విషయం తెలుసుకున్న అధికార పార్టీ అభ్యర్థి తనయుడు కొత్వాల ఇంటికి వెళ్లి బుజ్జగించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. మరికొంతమంది పార్టీ మారే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

300 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-ఇల్లందు



అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో బయ్యారం మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కిష్టాపురం, కాచనాపల్లి, కొయగూడెం, గ్రామపంచాయతీల నుంచి బయ్యారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 300 కుటుంబాలు గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ సమక్షంలో చేరారు. వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా చైర్ పర్సన్ కుమారి ఆంగోత్ బిందు, ఎంపీపీ చేపూరి మౌనిక, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ గంగుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బానోత్ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హరిప్రియా గెలుపును కోరుతూ ప్రచారం

మున్సిపాలిటీ పరిధిలోని 6,7,8,9,10వ వార్డులలో హరిప్రియా నాయక్ గెలుపును కోరుతూ మడత వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గత తొమ్మిది ఏళ్లుగా చేసిన అభివృద్ధిని చూడాలన్నారు. పేదలకు బతుకమ్మ, రంజాన్, క్రిస్టమస్ పండుగలకు బట్టలు ఇతర ఆహారవస్తులు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు.

కాంగ్రెస్ లోకి బీఆర్ఎస్ కార్పొరేటర్లు



- 18, 1వ డివిజన్ ల కార్పొరేటర్లు లక్ష్మీమనోహర్, హుస్సేన్ చేరిక
- రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల కూడా..
- ఆహ్వానించిన రేవంత్, తుమ్మల, పొంగులేటి

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ఖమ్మంలో బీఆర్ఎస్ కు మరోసారి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన 18, 1 డివిజన్ ల కార్పొరేటర్లు మందడపు లక్ష్మీ మనోహర్ దంపతులతో పాటు ఒకటో డివిజన్ కార్పొరేటర్ హుస్సేన్ నాయక్ ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. అలాగే రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు సైతం కాంగ్రెస్ గూటికి చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాదులో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. హుస్సేన్ నాయక్ ను పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నియోజకవర్గం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పార్టీలోకి ఆహ్వానించారు. హుస్సేన్ నాయక్ తో పాటు కైకొండాయిగూడెం చెందిన వెయ్యి కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ ఇద్దరి చేరికతో బీఆర్ఎస్ ను వీడిన కార్పొరేటర్ల సంఖ్య ఎనిమిదికి చేరింది.

లక్ష్మీ మనోహర్ దంపతులకు స్వాగతం

ఖమ్మంలోని తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మీమనోహర్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సంతకం చేయించుకున్న ఖాళీ నోటును ఇచ్చేయాలి : మనోహర్

ఖమ్మం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ తమ చేత సంతకం చేయించుకున్న ఖాళీ నోటును తిరిగి తమకు ఇచ్చేయాల్సిందిగా 18వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు లక్ష్మీ మనోహర్ రావు డిమాండ్ చేశారు. తమ తోటి కార్పొరేటర్ ను ఇష్టమొచ్చిన రీతిలో తిట్టడం... తమ మనసుకు బాధ కలిగించిందని రేపు ఎవరి పరిస్థితి అయినా ఇదే కదా..! అని భావించి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. నిస్వార్థంగా సేవ చేసాం కాబట్టే ప్రజలు తమను తిరిగి ఆదరించారని చెప్పారు. మనోహర్ మంచివాడని తుమ్మల ఏనాడైతే మాట్లాడకు వచ్చారో ఆ రోజు నుంచి తమను మంత్రి పువ్వాడ అనుమానిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నట్లు తాము భావిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు జావీద్, నాయకులు సాధు రమేష్ రెడ్డి, కమర్తపు మురళి, ముస్తఫా, అశ్రిఫ్, పాషా, శేషగిరి, దొడ్డ నగేష్, ఆనంద్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | నవంబర్ 17 2023 | www.navatelangana.com

జిల్లా ఓటర్లు 9,66,439 మంది

- 471745 మంది పురుషులు 494650 మంది మహిళలు
- వయోవృద్ధులకు ఇంటి నుండి ఓటు హక్కు వినియోగం
- అక్రమాలకు పాల్పడితే సి.విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయండి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

బరిలో 95 మంది అభ్యర్థులు

నవతెలంగాణ-పాల్వంచ

శాసనసభ ఎన్నికలకు నామినేషన్లు పరిశీలన ఉపసంహరణ అనంతరం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 90 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయపు మినీ సమావేశం హాల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు పోస్టల్ బ్యాలెట్ ఫారం 12 డి.ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ వెబ్ కాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, శాంతిభద్రతలు పర్యవేక్షణ పరిశీలకులు తదితర అంశాలపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 3న నుండి పదవ తేదీ వరకు ఐదు నియోజకవర్గాల 136 మంది అభ్యర్థులు 2011 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారని చెప్పారు. 13న పరిశీలనలో 16 మంది అనర్హులుగాను 15న 25 మంది నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. పినపాకలో 18 మంది, ఇల్లందులో 20, కొత్తగూడెంలో 30,అశ్వరావుపేటలో 14, భద్రాచలంలో 13 మంది మొత్తం 95 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు చెప్పారు. వీరిలో గుర్తింపు పొందిన రాష్ట్ర జాతీయ పార్టీల నుండి 20 మంది రిజిస్టార్ పొలిటికల్ పార్టీలు గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు 36 కాకుండా స్వతంత్ర అభ్యర్థులు 47 మంది ఉన్నట్లు చెప్పారు. ఈనెల 10న ప్రకటించిన తుది ఓటర్ జాబితా ప్రకారం జిల్లాలో 47,1745 మంది పురుషులు 594650 మంది మహిళలు 44 ఇతరులు మొత్తం 96,6439 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. వీరిలో 732 మంది సర్వీస్ ఓటర్లు, దివ్యాంగులు 13678 మంది, 18-19 సంవత్సరాల వయసున్న 27,490 మంది 80 సంవత్సరాలు పైబడిన వారు 13106 మంది ఉన్నట్లు చెప్పారు. ఎన్నికల్లో విధులు నిర్వహించి సిబ్బందికి 4500 పోస్టల్ బ్యాలెట్లు అలాగే దివ్యాంగులకు 80 సంవత్సరాలు పైబడిన వయవృద్ధులు 725 పోస్టల్ బ్యాలెట్లకు దరఖాస్తు వచ్చినట్లు చెప్పారు. దివ్యాంగులకు 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు ఇంటి నుండి ఓటు హక్కు వినియోగానికి ఈనెల 20వ ప్రతి రిటర్నింగ్ అధికారి కార్యాలయం ద్వారా షెడ్యూల్ తయారు చేయనున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు బూతు స్థాయి అధికారులు పోలింగ్ ఏజెంట్లతో ఇంటికెళ్లి వీడియో గ్రాఫిక్ ద్వారా ఓటు హక్కు వినియోగానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

1095 పోలింగ్ కేంద్రాల్లో 300 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. 512 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 2,93, 73,711 నగదు 2,48, 01,333 మద్యం ఇతర వస్తువులు మొత్తం కలిపి 6,85,11,795 కోట్లు సీజ్ చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఎన్నికల పర్యవేక్షణకు ముగ్గురు సాధారణ పరిశీలకులు ఇద్దరు వ్యయ పరిశీలకులు శాంతిభద్రతల పర్యవేక్షణకు ఇద్దరు పర్యవేక్షకులను ఎన్నిక సంఘం నియమించినట్లు



చెప్పారు. పినపాక ఇల్లందు నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన హరికిషోర్ ఉదయం 9-10 గంటల మధ్య ఐటీసీ విశ్రాంతి భవనం సారపాక, బూర్గంపాడు మండలంలోని ప్రజలకు రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంటారని 6303713285 కొత్తగూడెంనకు నియమించిన సాధన పరిశీలకులు కమల్ కిషోర్ ప్రతిరోజు సాయంత్రం 4-5 గంటల వరకు సింగరేణి విశ్రాంతి భవనం ఇల్లందు గెస్ట్ హౌస్ నందు ప్రజలకు రాజకీయ పార్టీల అందుబాటులో ఉంటారని 6303743371 ఫోన్ నెంబర్ చెప్పారు. అలాగే భద్రాచలం, అశ్వరావుపేట నియోజకవర్గం సాధారణ పరిశీలకులుగా నియమితులైన ఎస్.గణేష్ సింగరేణి విశ్రాంతి భవనం ఇల్లందు గెస్ట్ హౌస్ నందు సాయంత్రం 5-6 మధ్య పరిశీలనకు రాజకీయ పార్టీల ప్రతినిధులకు 6303715534 ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంటారని చెప్పారు ఎన్నికలకు సంబంధించిన అంశాలపై నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చునని ఆమె సూచించారు.



ఏజెన్సీలో కూనంనేని విస్తృత ప్రచారం

- ఘన స్వాగతం పలికిన మహిళలు
- గులాబీ దండును తరిమేద్దాం
- సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-పాల్వంచ

మండల పరిధిలోని కొత్త గుంపు, బంజారా, మల్లారం, నరసింహసాగర్, కొత్తూరు, లక్ష్మీదేవిపలి, ఉలవనూర్, ఎస్సీ కాలనీ తదితర ఏజెన్సీ గ్రామాల్లో కొత్తగూడెం నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, సిపిఐ, కాంగ్రెస్, సీపీఐ(ఎం), టిజెఎస్ శ్రేణులు శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల పొలిమేరల్లో మహిళలు, యువకులు కూనంనేనికి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో ఏజెన్సీలో చేసిని అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేసి ఇంటింటికి తిరిగి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూ కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ళ పాలనా సాగించారని, కేసీఆర్ మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో గతంలో జరిగిన అభివృద్ధి మినహా చెప్పుకోదగిన అభివృద్ధి తాజా మాజీలకు లేదన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పేదలను, అర్హులను తమ ఇండ్ల చుట్టూ తిప్పుకొని మోసం చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చగలిగే సత్తావున్న కాంగ్రెసును అధికారంలోకి తెచ్చేందుకు, కొత్తగూడెంను అభివృద్ధి చేసుకునేందుకు కంకికొడవలి గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగ సీతారాములు, ఎర్రం శెట్టి ముత్తయ్య, జానకి రెడ్డి, కొండా వెంకన్న, బాలినేని నాగేశ్వరరావు, బుడగం నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాస్, వేములపల్లి శ్రీను, వెంకన్న, పొలానూర్ సర్పంచ్ వాసం రుద్ర, ఉపసర్పంచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయాన్ని ఏ శక్తి ఆపలేదు

- పార్టీకి తిరుగులేదు... వనమాకు ఎదురు లేదు
- సంక్షేమ పథకాలే విజయానికి నాంది
- ఏజెన్సీ తండాల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం
- ఏ ఒక్క రోజైనా జలగం వచ్చాడా.. ఆలోచించండి
- ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

నియోజకవర్గంలో బిఆర్ఎస్ విజయాన్ని ఏ శక్తి ఆపలేదని, వనమాకు ఎదురులేదని బిఆర్ఎస్‌కు తిరుగు లేదనిబీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. లక్ష్మిదేవిపల్లి మండల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలైన రేగళ్ల, బంగారు చెలక, పునుకుడు, మైలారం తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు, ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు వనమా వెంకటేశ్వరరావు పై పూలు చల్లుతూ డప్పు వాయిద్యాలు, గిరిజన నృత్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలోనూ వనమాకు నీరాజనం పలికారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో వనమా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణలు మాట్లాడారు.



అందరి చూపు బీఆర్ఎస్ వైపే ఉందని, కంటి ముందు అభ్యర్థి.. ఇంటి ముందు అభివృద్ధి బిఆర్ఎస్ లక్ష్యం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే విజయానికి నాంది అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే ఏజెన్సీ ప్రాంతాలతో పాటు తండాల అభివృద్ధి జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలైన బంగారుచెలక, ఉల్వనూరు లకు రోడ్డు వేయించిన ఘనత తనదేనన్నారు. తనను మళ్లీ గెలిపిస్తే సేవకుడిలా పని చేస్తానని అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. గిరిజన ప్రాంతాలలో పోడు భూములు సాగు చేసుకునే రైతులకు 5000 పట్టాలు అందజేశానని, దళిత బంధు, రైతు బంధు, బీసీ, మైనార్టీ పందులతోపాటు, షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. కెసిఆర్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అందుకు నియోజకవర్గ ప్రజల సహకారం కావాలని ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి ఒక్కరోజు సంక్రాంతి పండుగ నాడు హరిదాసులైన కనబడతారు కానీ ఏనాడైనా ఏజెన్సీ ప్రాంతాలలో జలగం వెంకట్రావు కనిపించాడా అని ప్రశ్నించారు. ప్రజలను. అటువంటి వ్యక్తులకు ఓటేయకుండా దూరంగా ఉంచాలని, ప్రజల మధ్య ఉండి ప్రజలకు సేవ చేసే తనకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు

- టీడీపీ మండల అధ్యక్షులు తుళ్ళూరి ప్రకాశరావు

నవ తెలంగాణ-అశ్వాపురం

ఈ నెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు తుళ్ళూరి ప్రకాశరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసుల్లో ఇరికించిన దాంట్లో భారత రాష్ట్ర సమితి పాత్ర కూడా ఉంది కాబట్టి తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన దానికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ నాయుకులు,అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ కలిసి కట్టుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

లారీ, టిప్పర్ ఢీ.. లారీ డ్రైవర్‌కు గాయాలు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



లారీ, టిప్పర్‌లు ఎదురెదురుగా ఢీ కొన్న సంఘటనలో లారీ డ్రైవర్ కాలు నుజ్జు కావడంతో పాటు గాయాల పాలయిన సంఘటన గురువారం చర్ల, భద్రాచలం ప్రధాన రహదారి పెద్దనల్లబల్లి ముత్యాలమ్మ గుడి వద్ద చోటు చేసుకుంది. భద్రాచలం నుండి ఇసుక లోడు కోసం లారీ వెళుతున్న క్రమంలో చర్ల నుండి భద్రాచలం వైపు వస్తున్న టిప్పర్‌లు అతి వేగంగా ఎదరు ఎదురుగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో లారీ క్యాబిన్ నుజ్జు కావడంతో పాటు రెండు వాహనాలకు చెందిన ముందు టైర్లు పేలి పోయాయి. ఈ ఘటనలో లారీ డ్రైవర్ కాలు నుజ్జు అయింది. స్థానికులు 108 కు సమచారం ఇవ్వడంతో 108 సిబ్బంది వైద్యం నిమిత్తం భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించారు.

బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

- వీడిన ఉద్యమకారులు

నవతెలంగాణ -చర్ల

తెలంగాణ ఉద్యమ కాలంలో అహర్నిశలు కష్టించి నాటి టీఆర్ఎస్ పార్టీ చెర్ల మండలంలో ఎదుగుదలకు ఎంతో కృషి చేసిన ఉద్యమకారులను నేటి బీఆర్ఎస్ నాయకులు పట్టించుకోవడంలేదని అక్కస్సుతో ఉద్యమకారులందరూ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై చేరినట్లు చెప్పారు. చేరినవారిలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పటేల్ వెంకటేశ్వర్లు, ఉద్యమకారుడు మైనారిటీ సెల్ నాయకులు పటాన్ మహబూబ్ ఖాన్, జిల్లా ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షులు ఎస్ డి.యాకూబ్, బిఆర్ఎస్ నాయకులు తాండవ రాయుడు, పాసిగంటి సంతోష్, సంతపురి రఘు వంశీ, పుప్పాల లోహిత్, భాను ప్రకాష్, గుడికందుల సుమన్, బీజేపీ చర్ల మండల మైనారిటీ ఎస్ డి.మొహిద్దిన్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, డీసీఎంఎస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, చర్ల మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సిరిపురపు శివ, సుందరి సురేష్, వరప్రసాద్, పాల్గొన్నారు.





ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)కు ఓటేయండి

- సీపీఐ(ఎం) ఖమ్మం అభ్యర్థి ఎర్రా శ్రీకాంత్
- ఖమ్మంఅర్బన్ మండలంలో విస్తృతంగా ప్రచారం

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మంలో నిస్వార్థంగా ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే సీపీఐ(ఎం)కు ఓటేయాలని పార్టీ ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ప్రజలకు పిలుపు నిచ్చారు. గురువారం ఖమ్మంఅర్బన్ మండలం గొల్లగూడెం, పాండురంగపురంలో విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ టూ టౌన్ ప్రాంతంలో సీపీఎం అధ్వర్యంలో మామిళ్లగూడెం అండర్ రైల్వే బ్రిడ్జి, కొత్త బస్టాండ్ అవినీతి, రోడ్లు, డ్రైనేజీ అనేక రకాల సమస్యలపై నిరంతరం పోరాడింది అన్నారు. ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైనా ప్రజా సమస్యలపై పోరాడినారా అని అన్ని ప్రజలు ఆలోచించాలి అన్నారు. నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడుతానని తెలిపారు. ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఓటేయండి అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, సీపీఐ(ఎం) టూ టౌన్ కార్యదర్శి, బోడపట్ల సుదర్శన్, నాయకులు మచ్చ సూర్యం, లక్ష్మి , నర్రా రమేష్, చింతల రమేష్, తుడుం ప్రవీణ్, జే.వెంకన్నబాబు, భూక్యా ఉపేందర్ నాయక్, యాట రాజేష్, బి.సాగర్, కే.రాజేష్, యమ్.డి. గౌస్, సి.యచ్. భద్రం, షేక్.హుస్సేన్, పకీర్‌సాబ్, బి.ముత్తయ్యా వీరప్ప, స్వామి, లక్ష్మయ్య, గుమ్మడి బిక్షం, నరపోగు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



భట్టిని, కమల్‌రాజుని ఓడించండి

- సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి
- బోడేపూడి, కట్టా వారసుడుగా మీ ముందుకు వచ్చాడు
- ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు

నవతెలంగాణ -ఎర్రుపాలెం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భట్టిని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కమల్ రాజుని ఓడించాలని, మధిర నియోజక వర్గ సిపిఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ని గెలిపించాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఎర్రుపాలెం రామ్ శెట్టి పుల్లయ్య భవనం నందు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్‌కి భట్టి బినామీ అని, భట్టికి భార్య బినామీ అని, నియోజకవర్గంలో భార్య పెత్తనం చేస్తుందని, భట్టిని ఓడించాలని అన్నారు. లింగాల్ కమల్‌రాజు సిపిఎంకు వెన్నుపోటు పొడిచాడని, బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుంటేనే దళిత బంధు, బీసీ బందు ఇస్తానని అంటున్న కమల్‌రాజుని ఓడించాలని అన్నారు. పాలడుగు భాస్కర్‌ని బయటివాడు అంటున్నారని, మీరు ఎక్కడ నుండి వచ్చారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ, పంచాయతీ కార్మికుల సమస్యలపై ఉద్యమించి వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేసిన ఉద్యమ చరిత్ర కలిగిన ఉద్యమ నాయకుడు, బోడేపూడి నిర్మించిన బాటలో నడుస్తూ బోడేపూడి, కట్ట వెంకట నరసయ్యల వారసుడుగా పాలడుగు భాస్కర్ మీ ముందుకువచ్చా డని అన్నారు. నాగపూర్ హైవే లైన్‌కు రైతుల భూ ములు కోల్పోతున్న సమయంలో కొత్తపాలెం, రేమడిచర్ల రైతుల తరపున పోరాటం చేసి మార్కెట్ రేటు వచ్చే లాగా పోరాటం చేసింది సిపిఎం నాయకులని అ న్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వంగూరి రాములు, రాజారావు, మండల పార్టీ కార్యదర్శి దివ్వెల వీరయ్య, గామాసు జోగయ్య, గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతుల హనుమంతరావు, బేతి శ్రీనివాసరావు, షేక్ లాల, సగ్గుర్తి సంజీవరావు, రామిశెట్టి సురేష్, షేక్ నాగుల్ మీరా, ఆంగోతు వెంకటేశ్వర్లు, నాగులవంచ వెంకట్రామయ్య దేవరకొండ రామకృష్ణ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి ముందు అభ్యర్థి...ఇంటి ముందు అభివృద్ధి

- సంక్షేమ పథకాలే విజయానికి నాంది
- ఎన్నికల ప్రచారంలో వనమా

నవతెలంగాణ-కొత్తగూడెం



కంటి ముందు అభ్యర్థి...ఇంటి ముందు అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యమని, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ విజయానికి నాంది పలుకుతాయని, బీఆర్ఎస్ విజయాన్ని ఏ శక్తి ఆపలేదని, అందరి చూపు బీఆర్ఎస్ వైపే ఉందని ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన ప్రచారంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలంలో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు దూసుకు పోతున్నారు. నియోజకవర్గంలోని గ్రామాలను చుట్టేస్తూ తన గెలుపు కోసం విస్తృత ప్రచారం చేస్తూ ఓటర్లను కలుస్తూ ఓటును అభ్యర్థిస్తున్నారు. లక్ష్మీదేపల్లి మండల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలైన రేగళ్ల, బంగారు చేలక, పునుకుడు చిలక, మైలారం తదితర ప్రాంతాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు, ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు వనమా వెంకటేశ్వరరావుపై పూలు చల్లుతూ డప్పు వాయిద్యాలు, గిరిజన నృత్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలోనూ వనమాకు నీరాజనం పలికారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో వనమా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణలు మాట్లాడారు. అందరి చూపు బీఆర్ఎస్ వైపే ఉందని, కంటి ముందు అభ్యర్థి....ఇంటి ముందు అభివృద్ధి బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ఏజెన్సీ ప్రాంతాలతో పాటు తండాల అభివృద్ధి జరిగింద న్నారు. ఏజెన్సీ ప్రాంతాలైన బంగారుచెలక, ఉల్వనూరులకు రోడ్డు వేయించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. తనను మళ్లీ గెలిపిస్తే సేవకుడిలా పని చేస్తానని అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. గిరిజన ప్రాంతాలలో పోడు భూములు సాగు చేసుకునే రైతులకు 5000 పట్టాలు అందజేశానని, దళిత బంధు, రైతుబంధు, బీసీ, మైనార్టీ బందులతోపాటు, షాదీ ముబారక్ కళ్యాణ్‌లక్ష్మి వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వనమా కుటుంబ సభ్యుల ప్రచారం

వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోరుతూ ఆయన మనుమరాళ్లు డాక్టర్.వనమా అలేఖ్య, హర్షిని మనీషాలు పెద్దఎత్తున ప్రచారంలో పాల్గొంటున్నారు. తాతా గెలుపుకు ఓటర్లను కలిసి వనమాకు ఓటు వేయాలని కోరుతున్నారు. గురువారం ఉదయం 6 గంటలకు కొత్తగూడెం హెూల్ సేట్ కూరగాయల మార్కెట్‌లో వ్యాపారస్తులను కలిసి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమాజష్త్రని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు బత్తుల మధుచంద్, మాట్లా గాయత్రి, ఖాజా మొయినుద్దీన్, జవహర్, సంగెం శివ, బర్ల అన్వేష్, కంచర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని సంఘమిత్ర ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- ఖమ్మం



నగరంలోని 1వ డివిజన్ కైకొండాయిగూడెంలో పాలేరు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ తమ్మినేని తనయుడు తమ్మినేని సంఘమిత్ర ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటు వేయాలని, తమ్మినేని వీరభద్రంను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కామంచికల్ జోన్ కన్వీనర్ పొన్నెకంటి సంగయ్య, పార్టీ మండల నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ నాయకులు గద్దల పెంటయ్య, గద్దల జనార్ధన్‌రావు, గద్దల రత్తమ్మ గద్దల వీరబాబు, గద్దల చిన్నప్ప, గద్దల వెంకన్న, బాషపొంగు రవి, గద్దల బాబు, గద్దల నాగయ్య తుళ్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెట్టించిన..అక్రమ కేసులు ఎత్తివేపిస్తా

- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..
- కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటాం
- పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి
- నేను, పొంగులేటి వేర్వేరు కాదు... ఇద్దరమూ ఒక్కటే : తుమ్మల
- కైకొండాయిగూడెం కార్పొరేటర్‌తో పాటు వెయ్యి కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-ఖమ్మం

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, కాంగ్రెస్ కార్యకర్తలపై ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పెట్టించిన అక్రమ కేసులను ఎత్తివేపిస్తానని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మన ఓట్లపై గెలిచి చల్లుకున్న కుంకాలు ఆరకముందే పార్టీ ఫిరాయించడమే కాకుండా దౌర్జన్యంగా ఈ విధంగా ఇబ్బందులు కలిగించడం దుర్మార్గమన్నారు. ఖమ్మం 1వ డివిజన్ కైకొండాయిగూడెం కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్‌తో పాటు సుమారు వెయ్యికి పైగా కుటుంబాలు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరాయి. వీరికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పొంగులేటి మాట్లాడుతూ... పాలేరు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ తనకు చెబుతున్న ఒకే ఒక్క మాట తమపై ఇష్టానుసారంగా అక్రమ కేసులు బనాయించినట్లుగా తెలుపుతున్నారని అన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని అన్నారు. ఈ కేసుల విషయంపై తాను, తుమ్మల, భట్టి అనేక వేదికలపై కార్యకర్తలకు హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట చేసిన వాగ్దానాలను ఒక్క అడుగు కూడా వెనక్కి వేసేది లేదన్నారు. ఇంకా 12 రోజులు మాత్రమే సమయం మిగిలి ఉందని, కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో తుమ్మలను, పాలేరులో నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా మీ మీ పరిచాయాలను బట్టి బంధువులు, ఫ్రెండ్స్, శ్రేయోభిలాషులతో మాట్లాడి కాంగ్రెస్కు ఓట్లు వేయించే ప్రయత్నం చేయాలన్నారు. తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నా అభిమతం ఎప్పుడు అభివృద్ధి అని, గ్రామాల్లో ఘర్షణ వాతావరణం తనకు ఇష్టం ఉండదన్నారు. రాజకీయాలు విధానపరంగా ఉండాలే తప్ప దాడులు చేసుకునేలా ఉండకూడదన్నారు. మంచి రోజులు రాబోతున్నాయని, ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. పొంగులేటి.. తుమ్మల వేరు కాదని మేమిద్దరం ఒక్కటే అన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకుడు రాంరెడ్డి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా నాయకుడు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మండల నాయకులు కన్నేటి వెంకన్న, బైరు హరినాథ్‌బాబు, మద్ది వీరారెడ్డి, బోడ వీరన్న, స్థానిక నాయకులు నాగాటి రాజు, భూక్య ఉపేందర్, శీలం వెంకన్న, సిహెచ్ వీరస్వామి, అక్కిరామయ్య, పందుల శివరాం, రామయ్య, నాగయ్య, ఎల్.వెంకన్న, సంపేట ఉపేందర్, గిరి, గంగావత్, శ్రీనివాస్, షేక్ సబిక్, బి.అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

c m y k